PRGI Reg No -“APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 218, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 28 - సెప్టెంబర్ - 2026 , వెల రూ.5/-

## నను టచ్ చేస్తే జీవితాంతం బాధపడతారు

- తనను టచ్ చేయవద్దని డీఎంకేకు వారింగ్ ఇచ్చిన విజయ్
- జయలలితను స్టాలిన్ విమర్శించిన వీడియో ఇప్పటికీ వైరల్ అవుతోందన సీఎం
- అప్పుడు జయలలితకు, ఇప్పుడు టీవీకేకి డీఎంకేనే శత్రువు అని వ్యాఖ్య



తమిళనాడులో పోక్సో కేసు వ్యవహారం రాజకీయంగా మరోసారి చర్చకు వచ్చింది. గ్రానైట్ వ్యాపారి వీరమణికి సంబంధించిన పోక్సో కేసును గతంలో అధికారంలో మిగతా 2లో

## ‘పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు’.. ప్రధాని మోదీ విజ్ఞప్తి ఫలిస్తుందా?

- బంగారం కొనుగోళ్లు తగ్గించాలని భారతీయులకు ప్రధాని మోదీ మరోసారి పిలుపు
- విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసేందుకే ఈ విజ్ఞప్తి
- పండగల సీజన్‌లో ఈ పిలుపునకు స్పందనపై ఉత్కంఠ
- వినాయక చవితికి 15 శాతం మేర తగ్గిన బంగారం అమ్మకాలు



అత్యవసరమైతే తప్ప బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతీయులకు మరోసారి విజ్ఞప్తి చేశారు. దేశ విదేశీ మారక ద్రవ్య (ఫారెక్స్) నిల్వలను కాపాడుకునేందుకు ఈ చర్య దోహదపడుతుందని ఆయన సూచించారు. త్వరలో రానున్న ధన్‌తేరస్, మిగతా 2లో

## స్థానిక సంస్థల ఎనికలకు బీజేపీ వ్యూహరచన



- కూటమి పార్టీలతో సమన్వయం.. బలమైన అభ్యర్థుల ఎంపికపై కీలక చర్చ
- కదిరి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశంలో యస్. విష్ణువర్ధన్ రెడ్డి
- రాబోయే స్థానిక సంస్థల ఎనికలకు బీజేపీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు కదిరి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు.

కదిరి: రాబోయే స్థానిక సంస్థల ఎనికలకు బీజేపీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు మిగతా 2లో

## పిక్సెల్స్ అయినా, పైపులైనా..
# లక్ష్యం ఒక్కటే

### ‘ది ప్రింట్’ కథనంపై సీఎం చంద్రబాబు స్పందన

- రాష్ట్రంలో భారీ వర్షాలు, ఉత్తరాంధ్రలో వరద పరిస్థితులపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్.
- ది ప్రింట్ వ్యవస్థాపకుడు శేఖర్ గుప్తా పోస్టుపై స్పందించిన చంద్రబాబు
- పిక్సెల్స్ నుంచి పైపుల వైపు తన పాలన పయనం సాగిందన సీఎం
- అభివృద్ధి ఫలాలు సామాన్యుడికి చేరాలనదే తన నమ్మకమని వెల్లడి
- సమస్యల పరిష్కారం, జీవనోపాధి కల్పనే ప్రధాన ఉద్దేశమని స్పష్టీకరణ
- దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న చివరి ఆయకట్టు రైతులకు నీరందించడమే లక్ష్యం
- ఏపీలో తీవ్రవాయుగుండం కారణంగా గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.




ఏపీలో తీవ్రవాయుగుండం కారణంగా గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొన్ని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మరో 24గంటల పాటు భారీ వర్షసూచన ఉన్నట్టు వాతావరణశాఖ చెబుతోంది. అయితే భారీ వర్షాలు, మిగతా 2లో

## ఎన్నికల సంఘంపై విశ్వాసం కాపాడాలి



- దేశంలో ప్రజాస్వామ్యం పరివర్తనం చెందాలంటే కేంద్ర ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ వ్యవస్థలపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉండాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.
- ఇటీవల ఎన్నికల సంఘం నిర్ణయాలు, ఓటర్ల జాబితాల నిర్వహణపై ఇద్దరు కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు ప్రజల్లో తీవ్ర అనుమానాలను రేకెత్తించాయని పేర్కొంటూ ఆయన ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.

దేశంలో ప్రజాస్వామ్యం పరివర్తనం చెందాలంటే కేంద్ర ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ వ్యవస్థలపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉండాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇటీవల ఎన్నికల మిగతా 2లో

## పోలీసులు భయాన్ని కాదు భరోసా కల్పించాలి




- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత
- క్రమశిక్షణ, నిజాయితీ, మానవత్వంతో విధులు నిర్వహించాలి
- సాంకేతిక పరిజ్ఞానంతో కేసులకు సత్వర పరిష్కారం చూపాలి
- పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం
- అధికారంలోకి రాగానే 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ

కడప : “పోలీసు విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, ధైర్యం, మానవత్వం ఎంతో కీలకం. పోలీసు యూనిఫాం ప్రజలకు భరోసా కల్పించేలా పనిచేయాలి. పోలీసు- అంటే భయం కాదు.. ప్రజలకు భరోసా అనే భావన ప్రజల్లో కలిగేలా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలి” అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, వైఎస్సార్ కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత నూతన పోలీసు కానిస్టేబుళ్లకు పిలుపునిచ్చారు. బాకరాపేటలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్ మిగతా 2లో

## సంఘ్ పరివార్
# దేశాని విభజిస్తోంది

### కేరళం పర్యటనలో ముఖ్యమంత్రి

- కేసీ నుంచి ‘ఆర్యదాన్ ముహమ్మద్--2026 ఉత్తమ ప్రజా సేవకుడు’ పురస్కారాని స్వీకరిస్తున సీఎం రేవంత్‌రెడ్డి
- దానివల్ల ప్రజాస్వామ్యానికి అతిపెద్ద ముప్పు: సీఎం రేవంత్‌రెడ్డి
- దేశ విభజన యతాలకు తెరదించాలంటే రాహుల్‌ను ప్రధాని చేయాలి
- కేసీ వేణుగోపాల్ నుంచి ఆర్యదాన్ ముహమ్మద్ అవార్డు స్వీకరణ
- దేశాని కులమతాలు, ప్రాంతాలు, భాషల పేరుతో విభజించేందుకు సంఘ్ పరివార్ ప్రయతిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు.
- దేశంలో ప్రజాస్వామ్యానికి ముప్పుగా ఆ సంస్థ పరిణమించిందని దుయ్యబట్టారు.
- ఈ నేపథ్యంలో దేశంలో రెండు పరివార్‌ల మధ్య నేరుగా రాజకీయ పోరాటం కొనసాగుతోందని.. అందులో ఒకటి సంఘ్ పరివార్ అయితే.. రెండోది దేశ ఐక్యత కోసం పనిచేస్తున గాంధీ పరివార్ అని చెప్పారు.
- దేశాని రక్షించాలనా, మన స్వేచ్ఛను కాపాడుకోవాలనా, దేశ విభజన ప్రయతాలకు తెరదించాలనా యావత్ దేశమంతా గాంధీ పరివార్‌కు అండగా నిలవాలని.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అయ్యేలా చూడాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.




హైదరాబాద్: దేశాని కులమతాలు, ప్రాంతాలు, భాషల పేరుతో విభజించేందుకు సంఘ్ పరివార్ ప్రయతిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యానికి ముప్పుగా ఆ సంస్థ పరిణమించిందని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో దేశంలో రెండు పరివార్‌ల మధ్య నేరుగా రాజకీయ పోరాటం కొనసాగుతోందని.. అందులో ఒకటి సంఘ్ పరివార్ అయితే.. రెండోది దేశ ఐక్యత కోసం పనిచేస్తున గాంధీ పరివార్ అని చెప్పారు. దేశాని రక్షించాలనా, మన స్వేచ్ఛను కాపాడుకోవాలనా, దేశ విభజన ప్రయతాలకు తెరదించాలనా యావత్ దేశమంతా గాంధీ పరివార్‌కు అండగా నిలవాలని.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అయ్యేలా చూడాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేరళంకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత మాజీ మంత్రి ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఏర్పాటైన ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ మిగతా 2లో

## హైదరాబాద్ జీపీఓ స్థాయిని తగ్గించొద్దు



- హైదరాబాద్ జీపీఓ హోదా తగ్గింపు ప్రతిపాదనను విరమించుకోవాలని కేంద్రానికి ఒవైసీ లేఖ
- జీపీఓను గ్రూప్ ‘ఏ’ నుంచి ‘బీ’కి మార్చడాని వ్యతిరేకించిన హైదరాబాద్ ఎంపీ
- ఇది వందేళ్ల చారిత్రక సంస్థ అని, పనిభారం అధికమని లేఖలో వెల్లడి
- తెలంగాణలో ఏకైక ఫిలాటెలిక్ బ్యూరో ఇక్కడే ఉందని గుర్తు చేసిన అసద్
- కేంద్ర మంత్రులు పెమ్మసాని, సింధియా జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాద్ నగరానికి చారిత్రక వారసత్వంగా ఉన హైదరాబాద్ జనరల్ పోస్టాఫీస్ (జీపీఓ) హోదాను తగ్గించాలన ప్రతిపాదనను తాము వ్యతిరేకిస్తునట్టు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఈ ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని కోరుతూ కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాలకు మిగతా 2లో

## అన్నమయ్య జిల్లాలో హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టు
# రద్దు వెనుక మతలబు ఏంటి ?

### గాల్లో దీపంలా రాష్ట్రంలో ప్రాజెక్టుల పరిస్థితి

- వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి సూటి ప్రశ్న
- తిరుపతిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి
- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సరికొత్త పారిశ్రామిక విధానం
- పగలు ప్రాజెక్టుల ప్రకటనలు, అర్ధరాత్రి రద్దు చేస్తూ జీవోలు




రాష్ట్రంలో ముందుచూపు లేకుండా ప్రాజెక్టులు ప్రకటించడం, ఆ తర్వాత వాటిని మొదలు పెట్టలేక అర్ధరాత్రి జీవోలతో హఠాత్తుగా రద్దు చేయడం కూటమి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

## ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదు



- రేవంత్ ‘నిజాయతీ గల మోసగాడు’: కేటీఆర్
- ‘ప్యారడైజ్’ సినిమాకి పోతునా: కేటీఆర్
- రైతుబంధుపై ప్రభుత్వాని తప్పుబట్టిన కేటీఆర్
- హామీలు అమలు కాలేదని ఆరోపణ

సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ ‘నిజాయతీ గల మోసగాడు’ అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు పాలిచ్చే బర్రెను వదిలి తనే దునపోతును తెచ్చుకునారని అనారు. తెలంగాణ భవన్‌లో శనివారం మిగతా 2లో

## ఆధార్ కార్డుతో మద్యంషాపు
# లైసెన్సుకు అప్లై చేసుకోవచ్చు

### మద్యం షాపుల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

- ఆధార్ కార్డు ఉన్నవారెవరైనా మద్యం షాపు లైసెన్స్ కోసం అప్లై చేసుకోవచ్చునని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.
- శనివారం వైజాగ్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. మద్యం షాపుల డ్రా వివరాలు వెల్లడించారు.
- అక్టోబర్ 5న డ్రా తీసి షాపుల్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. కేటాయింపుల్లో ఎలాంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు.




ఆధార్ కార్డు ఉన్నవారెవరైనా మద్యం షాపు లైసెన్స్ కోసం అప్లై చేసుకోవచ్చునని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం వైజాగ్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. మద్యం షాపుల డ్రా వివరాలు వెల్లడించారు. అక్టోబర్ 5న డ్రా తీసి షాపుల్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. మిగతా 2లో

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## నను టచ్ చేస్తే జీవితాంతం బాధపడతారు

ఉన డీఎంకే ప్రభుత్వం దాచిపెట్టిందంటూ తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై డీఎంకే, అనాడీఎంకే ఎందుకు మౌనం వహిస్తునాయంటూ సీఎం ప్రశించారు. మదురాంతకం ఉపఎనిక ప్రచారంలో పాల్గొన విజయ్.. ఈ కేసు గత డీఎంకే ప్రభుత్వ హయాంలోనే వెలుగులోకి వచ్చిందని, అయితే ఆ కేసును, దాని పూర్వాపరాలను ప్లాన్ ప్రకారమే దాచిపెట్టారని ఆరోపించారు. స్టాలిన్ సర్.. నోరు విప్పండి. ఈ విషయంలో అనాడీఎంకేతో పొత్తు పెట్టుకుని మౌనంగా ఉంటారా?' అంటూ ప్రశించారు. మహిళల భద్రత కోసం తామే పనిచేస్తునామని డీఎంకే చేస్తున ప్రచారాని కూడా విజయ్ విమర్శించారు. వీరమణి ఎంతోమంది యువతుల జీవితాలను నాశనం చేశారని ఆరోపిస్తూ.. ప్రస్తుతం ఆయన జైలులో ఉనప్పటికీ డీఎంకే, అనాడీఎంకే ఈ అంశంపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశల వర్షం కురిపించారు.2025 అక్టోబర్‌లో ఓ స్వచ్ఛంద సంస్థకు గుర్తుతెలియని వ్యక్తి పెన్‌డ్రైవ్, లేఖ అందజేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అందులో ఓ బాలికపై లైంగిక దాడికి సంబంధించిన వీడియో ఉందని పేర్కొంటూ వీరమణి పేరు ప్రస్తావించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సుమారు ఐదు నెలల విచారణ అనంతరం పోలీసులు క్లోజర్ రిపోర్టు దాఖలు చేశారు. వీడియోలో కనిపిస్తున బాలికను గుర్తించలేకపోవడం, ఒరిజినల్ వీడియో లభించకపోవడం, తగిన ఆధారాలు లేకపోవడం వంటి కారణాలను అందులో పేర్కొనారు. అయితే ప్రత్యేక పోక్సో కోర్టు ఈ క్లోజర్ రిపోర్టును అంగీకరించలేదు. మరింత దర్యాప్తు చేయాలని ఆదేశించింది.కోర్టు ఆదేశాల తర్వాత దర్యాప్తు వేగం పుంజుకుంది. వీడియోలో కనిపించిన బాలికను పోలీసులు గుర్తించి.. ఆమె వాంగ్మూలాని మేజిస్ట్రేట్ ముందు నమోదు చేశారు. ఆ తర్వాత దర్యాప్తు విస్తరించడంతో మరికొందరు బాధితులు కూడా వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు ఏడుగురికి పైగా బాధితులను గుర్తించినట్లు తాజా నివేదికలు పేర్కొంటునాయి.

## 'పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు'.. ప్రధాని మోదీ విజ్ఞప్తి ఫలిస్తుందా?

దీపావళి వంటి కీలక పండగల నేపథ్యంలో ప్రధాని పిలుపునకు ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.ఇరాన్ యుద్ధం కారణంగా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతున నేపథ్యంలో, 2026 మే నెలలో మోదీ తొలిసారి ఈ విజ్ఞప్తి చేశారు. తాజాగా సెప్టెంబర్‌లోనూ ఆయన ఇదే విషయాని గుర్తుచేశారు. భారత్ తన అవసరాలకు సంబంధించి అత్యధిక శాతం బంగారాని దిగుమతుల ద్వారానే పొందుతోంది. 2026 రెండో త్రైమాసికంలో దేశీయ సరఫరాలో 82 శాతం దిగుమతుల నుంచే లభించింది. దీనివల్ల డాలర్ల రూపంలో చెల్లింపులు పెరిగి, సుమారు 780 నుంచి 785 బిలియన్ డాలర్లుగా ఉన ఫారెక్స్ నిల్వలపై ఒత్తిడి పెరుగుతోంది.ప్రధాని విజ్ఞప్తి ప్రభావం ఇప్పటికే కొంతమేర కనిపిస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అనవసర కొనుగోళ్లు తగ్గినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా బంగారం అమ్మకాల పరిమాణం సుమారు 15 శాతం మేర తగ్గింది. వినియోగదారులు ఎక్కువగా తేలికపాటి ఆభరణాలను ఎంచుకోవడం లేదా పాత బంగారాని మార్చుకోవడం వంటి పద్ధతులకు మొగ్గు చూపుతునారు.పండగల సమయంలో బంగారం కొనుగోలు చేయడం అనేది సంప్రదాయం, భావోద్వేగాలతో ముడిపడి ఉంటుందని గ్రోత్‌వైన్ క్యాపిటల్ నిపుణుడు శుభమ్ గుప్తా అభిప్రాయపడ్డారు. ఇప్పటికే తగినంత బంగారం ఉనవారు ఈసారి లాంఛనంగా కొద్ది మొత్తంలో కొనుగోలు చేయడం మేలని ఆయన సూచించారు. కేవలం పెట్టుబడి కోసమైతే, భౌతిక బంగారానికి బదులుగా గోల్డ్ ఈటీఎఫ్‌లు లేదా గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ ఉత్తమ ప్రత్యామాయాలని ఆయన వివరించారు. ఏదేమైనా, ప్రధాని పిలుపునకు అసలైన పరీక్ష రాబోయే పండగల సీజన్‌లోనే ఎదురుకానుంది.

## పోలీసులు భయాన్ని కాదు భరోసా కల్పించాలి

పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 521 మంది నూతనంగా శిక్షణ పూర్తి చేసుకున్న పోలీసు కానిస్టేబుళ్ల దీక్షాంత్ పరేడ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత హాజరుకాగా, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థకు కానిస్టేబుళ్లే వెన్నెముక అని అన్నారు. దీక్షాంత్ పరేడ్ కేవలం ఒక పరేడ్ మాత్రమే కాదని, శిక్షణార్థి నుంచి బాధ్యతాయుతమైన పోలీసు సిబ్బందిగా మారే కీలక ఘట్టమని అన్నారు. క్రమశిక్షణ, సమన్వయం, ఆత్మవిశ్వాసం, విధి పట్ల అంకితభావాన్ని చాటిన నూతన కానిస్టేబుళ్లు ఇకపై ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని దిశా నిర్దేశం చేశారు. 6,100 కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీలో అనేక అడ్డంకులను అధిగమించి నియామకాలు చేపట్టామని మంత్రి సవిత తెలిపారు. శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు ఇచ్చే నెలవారీ స్టైపెండ్‌ను రూ.4,500 నుంచి రూ.12 వేలకు పెంచామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 21 శిక్షణా కేంద్రాల్లో సుమారు 5,800 మంది కానిస్టేబుళ్లు శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు, సాంకేతిక ఆధారిత నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వంటి కొత్త సవాళ్లు పోలీసుల ముందున్నాయని జిల్లా ఇన్చార్జి మంత్రిసవిత అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతోపాటు కొత్త చట్టాలపై నిరంతరం అవగాహన పెంచుకోవాలని సూచించారు. కాలానుగుణంగా.. పరిణతి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అలవర్చుకోవాలన్నారు. పోలీసు యూనిఫారంలో తన బిడ్డను చూడాలని, సమాజాన్ని రక్షించడంలో తమబిడ్డ కూడా ఒక బృహత్తర బాధ్యతను నిర్వహించేలా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. పౌరుషాలకు, ప్రేమాభిమానాలకు, ప్రాణాలకు ప్రాణాలు ఫణంగా పెట్టె స్వభావం ఉన్న ఈ రాయలసీమ గడ్డపై.. 11వ బెటాలియన్ లో ఉన్నతమైన ఆశయాలతో, ప్రజల్లో రక్షణపై విశ్వాసాన్ని నపుతున్న సమగ్రమైన దీక్షణను అందిస్తున్న పోలీసు అధికారులకు సగర్వంగా అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు.

## హైదరాబాద్ జీపీఓ స్థాయిని తగ్గించొద్దు

ఆయన శనివారం లేఖ రాశారు.హైదరాబాద్ జీపీఓను గ్రూప్ 'ఏ' నుంచి గ్రూప్ 'బీ'కి మార్చడంతో పాటు, హైదరాబాద్ సిటీ డివిజన్‌లో విలీనం చేయాలని ఇటీవల వచ్చిన ప్రతిపాదన సరికాదంటూ ఒవైసీ తన లేఖలో ప్రస్తావించారు. వందేళ్లకు పైగా చరిత్ర ఉన ఈ సంస్థ హోదాను తగ్గించడం అన్యాయమని, ఏకపక్ష నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. జీపీఓ ఉద్యోగుల నుంచి తనకు అందిన వినతిపత్రాని కూడా ఈ లేఖకు జతపరిచినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జీపీఓ ప్రాముఖ్యతను ఒవైసీ వివరించారు. "హైదరాబాద్ జీపీఓ అత్యధిక పనిభారం కలిగిన ముఖ్యమైన సంస్థ. హైదరాబాద్ హెడ్ పోస్టాఫీస్ పరిధిలోని మొత్తం మెయిల్ కార్యకలాపాల్లో జీపీఓ వాటా గణనీయంగా ఉంది. దీని డెలివరీ పరిధి కూడా నిరంతరం విస్తరిస్తోంది. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్రంలో ఏకైక ఫిలాటెలిక్ బ్యూరో (తపాలా స్టాంపుల సేకరణ, పోస్టల్ చరిత్ర పరిశోధన) ఇక్కడే ఉంది" అని ఆయన పేర్కొనారు.తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన ఈ చారిత్రక సంస్థకు మహానగరంలో ఎంతో ప్రాధాన్యత ఉందని, లక్షలాది మందికి తపాలా సేవలు అందిస్తోందని ఒవైసీ గుర్తుచేశారు. ప్రజల ప్రయోజనాలను, సంస్థ వారసత్వ గుర్తింపును దృష్టిలో ఉంచుకుని, కేంద్ర మంత్రులు ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జీపీఓ హోదా తగ్గింపు, విలీనం ప్రతిపాదనలను రద్దు చేసి, చీఫ్ పోస్ట్‌మాస్టర్ ఆధ్వర్యంలో స్వతంత్ర గ్రూప్ 'ఏ' సంస్థగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎనికలకు బీజేపీ వ్యూహరచన

కదిరి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ నాయకులు, బీజేపీ ఆల్ సెల్ జాతీయ కో-కోఆర్డినేటర్ యస్. విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు.స్థానిక సంస్థల ఎనికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, క్షేత్రస్థాయిలో పార్టీ బలాబలాలు, నాయకుల అభిప్రాయాలు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రతి గ్రామం, మండలంలో పార్టీకి అనుకూల పరిస్థితులను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ రూపొందిం చడంపై నేతలు దృష్టి సారించారు.కూటమి పార్టీలతో సమన్వయంతో ఎనికలను ఎదుర్కొనే అంశం సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చింది. స్థానిక పరిస్థితులు, సామాజిక సమీకరణాలు, పార్టీ బలాని పరిగణనలోకి తీసుకుని పోటీ చేసే స్థానాలపై ప్రణాళిక రూపొందించాలని నాయకులు అభిప్రాయపడ్డారు.అదేవిధంగా ప్రజల్లో మంచి పేరు, పార్టీ పట్ల నిబద్ధత, క్షేత్రస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు ఉన సమర్థులైన అభ్యర్థులను గుర్తించి ఎంపిక చేయాలని నిర్ణయించారు. అభ్యర్థుల ఎంపికలో పార్టీ శ్రేణుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా యస్. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎనికలు పార్టీకి అత్యంత కీలకమని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుంటూ, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమర్థవంతమైన ఎనికల వ్యూహాని అమలు చేయాలని అనారు.

## ఎన్నికల సంఘంపై విశ్వాసం కాపాడాలి

సంఘం నిర్ణయాలు, ఓటర్ల జాబితాల నిర్వహణపై ఇద్దరు కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు ప్రజల్లో తీవ్ర అనుమానాలను రేకెత్తించాయని పేర్కొంటూ ఆయన ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల్లో ఉన్న భయాలను తొలగించాలని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. "గతంలో మేము మద్దతు తెలిపిన 'కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం-2023'ని ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో పునఃపరిశీలించాలి. ప్రధాని, ప్రతిపక్ష నేతతో పాటు భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×) సభ్యులుగా ఉండే ముగ్గురు సభ్యుల నిష్పాక్షిక కమిటీ ద్వారానే కమిషనర్లను నియమించేలా చట్టసవరణ తీసుకురావాలి. పరీక్ష రాసే విద్యార్థే ఎగ్జామినర్‌ను ఎంచుకునే విధానం ఎంత నిజాయితీగా ఉన్నా ఆరోపణలకు తావిస్తుంది. కాబట్టి తటస్థ వ్యవస్థ ద్వారా నియామకాలు చేపడితేనే ఈసీపై ప్రజల్లో గౌరవం, విశ్వాసం పునరుద్ధరించబడతాయి" అని జగన్ స్పష్టం చేశారు.కేవలం ప్రత్యారోపణలు చేసుకోవడం కాకుండా, ఈసీ కమిషనర్లు వ్యక్తంచేసిన అభ్యంతరాలేమిటి, వాటిపై తీసుకున్న చర్యలేమిటి, ఓటర్ల పేర్ల చేర్పులు-తొలగింపుల ప్రక్రియ ఎంత పారదర్శకంగా జరిగిందనే విషయాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకత ఉండటమే కాకుండా, అది స్పష్టంగా కనిపిస్తూ ఉండాలని అభిప్రాయపడ్డారు.

# సంఘ్ పరివార్ దేశాని విభజిస్తోంది

తనకు ప్రకటించిన ఆర్యదాన్ ముహమ్మద్--2026 ఉత్తమ ప్రజా సేవకుడు పురస్కారాని స్వీకరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కేరళం వెళ్లారు. నీలంబూర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్‌రెడ్డి ఈ పురస్కారాని స్వీకరించారు. రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున కార్యక్రమాలతోపాటు రేవంత్‌రెడ్డి నాయకత్వం, ప్రజాస్వామ్య విలువలపై ఆయన నిబద్ధతకు గుర్తింపుగా ఈ పురస్కారాని ప్రదానం చేశారు. అవార్డు కింద రూ. లక్ష నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందించారు.

అవార్డు అందుకోవడం గౌరవంగా ఉంది

ఈ పురస్కారం అందుకున అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యదాన్ ముహమ్మద్ సేవలను స్మరించుకునారు. ఐదు దశాబ్దాలకుపైగా కాంగ్రెస్ కోసం పనిచేసిన ఆర్యదాన్ ముహమ్మద్ కేరళం రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకునారని చెప్పారు. ఆయన పేరిట ఏర్పాటు చేసిన అవార్డును అందుకోవడం ఎంతో గౌరవంగా ఉందనారు. కేరళం వెలుపల నుంచి ఈ పురస్కారానికి ఎంపికైన తొలి వ్యక్తిగా నిలవడం మరింత ప్రత్యేకమని చెప్పారు. స్వేచ్ఛ, లౌకికవాదం, రాజ్యాంగ విలువలను కాపాడటమే ఆర్యదాన్ ముహమ్మద్‌కు ఇచ్చే నిజమైన నివాళి అవుతుందనారు. ఈ ఏడాది కేరళం అసెంబ్లీ ఎనికల్లో కాంగ్రెస్ సాధించిన విజయం కొత్త రాజకీయ గాలికి నాంది పలికిందని.. కేరళం నుంచి మొదలైన ఈ రాజకీయ గాలి దేశమంతా తుపానుగా మారాలని రేవంత్ పిలుపునిచ్చారు.

ఓటు హక్కును కాపాడాలి

దేశంలో ఓట్ల దొంగతనం, పార్టీల దొంగతనం, ఎనికల గుర్తుల దొంగతనం, నిధుల దొంగతనం జరుగుతునాయంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై రేవంత్‌రెడ్డి పరోక్షంగా విమర్శలు చేశారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రయతాలు జరుగుతునాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉందనారు. తనకంటూ వ్యక్తిగత రాజకీయ ఆశలేవీ లేవన రేవంత్‌రెడ్డి.. రాహుల్ గాన్ధీని ప్రధానిగా చూడటమే తన ముందున ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. రాహుల్ గాన్ధీ, ప్రియాంకా గాంధీ కేరళ నుంచి పార్లమెంట్‌కు ఎనిక కావడం తనకు ఈ రాష్ట్రంతో మరింత అనుబంధాని కలి?పంచిందనారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్-2026' అవార్డును స్వీకరించారు. కేరళం రాష్ట్రంలోని నిలంబూర్‌లో ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి ఈ అవార్డును అందుకునారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్యదాన్ ముహమ్మద్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తునానని అనారు. ఎంపిక చేసిన జ్యూరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు కేరళం వెలుపల నుంచి ఎంపికైన తొలి వ్యక్తిని కావడం మరింత గౌరవంగా భావిస్తునానని పేర్కొనారు."నేను కేరళం వచ్చిన ప్రతిసారీ ఎంతో ఆత్మీయ స్వాగతం లభించింది. రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగిన భారత్ జోడో యాత్ర కోసం ఇక్కడికి వచ్చాను. అసెంబ్లీ ఎనికల సమయంలో కూడా ఇక్కడికి వచ్చాను. కేరళం నాకు ఎంతో ఆత్మీయమైనది. కేరళం ప్రజలు లౌకికవాదానికి కట్టుబడి ఉనందుకు కృతజ్ఞతలు. ఆర్యదాన్ ముహమ్మద్ ఒక గొప్ప రాజకీయ నాయకుడు. ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారు. పలువురు ముఖ్యమంత్రుల వద్ద నాలుగుసార్లు మంత్రిగా పనిచేశారు. కేరళం రాజకీయాల్లో ఆయన ఒక చాణక్యుడిలా ఉండేవారు" అని రేవంత్ రెడ్డి పేర్కొనారు.ఆర్యదాన్ ముహమ్మద్ నిలంబూర్, కేరళంలో కాంగ్రెస్ పార్టీకి ఒక మహావృక్షంలా ఉండేవారని గుర్తుచేశారు. ఆయన తన జీవితమంతా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడారని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆర్యదాన్ స్ఫూర్తితో మనమంతా కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొనారు. ఈ కార్యక్రమంలో ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ చైర్మన్ ఆర్యదాన్ షౌకత్, కేరళం మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొనారు.గ్రోత్ ఫౌండేషన్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్టీ) వైస్ చైర్మన్ ఎస్.పి. టక్కర్, ఆర్థిక, ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులు ఈ భేటీకి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికా సంఘం (టీఎస్‌డీపీఎస్)ను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.

# పిక్సెల్స్ అయినా, పైపులైనా.. లక్ష్యం ఒక్కటే:

ఉత్తరాంధ్ర వరదలపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముంపు ప్రాంతాల్లో తీసుకుంటున్న పునరావాస చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐదు రోజులుగా వర్షాల కారణంగా చేపలవేటకు వెళ్లలేకపోయిన మత్స్యకారుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం అందజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రకాశం బ్యారేజీ ఎగువ, దిగువన మరో రెండు బ్యారేజీల ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. రెండు బ్యారేజీల నిర్మాణానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.పలు జిల్లాల్లో నివాస ప్రాంతాలు జలమయం కావడం, పంటల మునకపై సీఎస్ సాయిప్రసాద్ సహా ఉనతాధికారులతో సీఎం సమీక్ష.ముంపునకు గురైన ప్రాంతాల్లో పునరావాస చర్యలను సీఎం చంద్రబాబుకు వివరించిన అధికారులు.గత 5 రోజులుగా సముద్రంపై వేటకు వెళ్ల లేకపోయిన మత్సకార కుటుంబాలకు ఉచితంగా 50 కేజీల బియ్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశంఉత్తరాంధ్రలో నదీ ప్రవాహాలు, ముంపు పరిస్థితిని సీఎం దృష్టికి తెచ్చిన మంత్రి అచ్చెనాయుడు ఆయా జిల్లాల్లో రిజర్వాయర్లలో నీటి ప్రవాహాలను వివరించిన ఇరిగేషన్ అధికారులు. లిఫ్ట్ పనులు పూర్తి చేసి వంశధార నీటిని హీర మండలం రిజర్వాయర్లోకి తరలించాన ముఖ్యమంత్రి.పలు జిల్లాల్లో రిజర్వాయర్లను నింపేదుకు తీసుకున చర్యలపై అధికారులతో మాట్లాడిన సీఎంకృష్ణానదిలో పైనుంచి ప్రవాహాలు లేవని... స్థానికంగా వస్తున వరదతో ప్రకాశం బ్యారేజ్ వద్ద నీళ్లు పెరిగాయని తెలిపిన అధికారులు.స్థానికంగా వస్తున వరదను పూర్తి స్థాయిలో నిల్వచేసుకునేందుకు పులిచింతల దిగువన, ప్రకాశం బ్యారేజ్ కు ఎగువన బ్యారేజ్ నిర్మాణం అవసరమన ముఖ్యమంత్రి చంద్రబాబు.ప్రకాశం బ్యారేజీకి ఎగువన, ప్రకాశం దిగువన రెండు బ్యారేజ్ లు కట్టేందుకు గతంలో చేసిన ప్రతిపాదనలను ముందుకు తీసుకువెళ్లాలని అధికారులకు సీఎం సూచన.ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణంపై కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలన ముఖ్యమంత్రి. అయితే, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వ్యవసాయ రంగం, సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించడం ద్వారా గ్రామీణ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఆయన ప్రయతిస్తునారని రాజకీయ విశ్లేషకులు భావిస్తునారు. తన పాలనా ప్రాధాన్యతలు కాలానికి అనుగుణంగా మారతాయే తప్ప, ప్రజలకు సేవ చేయాలనే అసలు లక్ష్యం మాత్రం మారదని చంద్రబాబు తన స్పందన ద్వారా స్పష్టం చేశారు.పేదలకు పట్టాభిషేకంలో భాగంగా మరో ప్రతిష్ఠాత్మక ఘట్టానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. విజయవాడలో దశాబ్దాల క్రితం ఇచ్చిన ఎన్టీఆర్ పట్టాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ క్రమబద్ధీకరణ పట్టాలను సీఎం పంపిణీ చేయనున్నారు. ప్రతి ఎన్నికలోనూ విజయవాడలో ప్రధాన ఎన్నికల అజెండాగా మిగిలిపోతున్న ఇళ్ల పట్టాల సమస్యకు కూటమి సర్కార్ శాశ్వత పరిష్కారం చూపుతోంది.ఇటీవలే విశాఖలో పండుగ వాతావరణంలో రూ.8874 కోట్ల విలువైన భూమిపై 28,445 కుటుంబాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ క్రమబద్ధీకరణ పట్టాలను లబ్ధిదారులకు సీఎం అందించిన విషయం తెలిసిందే. ఇప్పుడు విజయవాడలో రూ.9800 కోట్ల విలువైన భూమిపై 24,057 కుటుంబాలకు రెగ్యులరైజేషన్ పట్టాలను పంపిణీ చేయనున్నారు. ఒక్కో కుటుంబానికి రమారమి రూ.40-45 లక్షలకు వరకు లబ్ధి చేకూర్చేలా క్రమబద్ధీకరణ పట్టాలను ఇవ్వనున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు, కృష్ణా జిల్లా పరిధిలోని గన్నవరం నియోజవర్గం పరిధిలోని మొత్తం 8 నియోజకవర్గాల్లోని 15 మండలాల్లో సంపూర్ణ హక్కులతో ఈ పట్టలను అందజేస్తారు. విజయవాడ తూర్పు, విజయవాడ పశ్చిమం, విజయవాడ సెంట్రల్, గన్నవరం, జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లోని లబ్ధిదారులకు, అలాగే విజయవాడ నగరంలోని 3 నియోజకవర్గాల పరిధిలోని కొండలపై నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలను అందిస్తూ లబ్ధిదారుల కలలను సీఎం చంద్రబాబు సాకారం చేయనున్నారు.క్రమబద్ధీకరణ పట్టాలిస్తే తమ ఇళ్లకు శాశ్వత భద్రత, భవిష్యత్తుకు భరోసా ఉంటుందని దశాబ్దాలుగా కొండ ప్రాంత నివాసితులు డిమాండ్ చేస్తోన్న విషయం విదితమే. ఇటీవల జరిగిన జిల్లా ప్రజా ప్రతినిధుల సమావేశంలోనూ ఇళ్ల పట్టాల రెగ్యులరైజేషన్‌పై ఎన్టీఆర్ జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. దశాబ్దాల కలను నిజం చేస్తూ 617 ఎకరాల్లోని 29.86 లక్షల చదరపు గజాల స్థలంపై సంపూర్ణ హక్కులను ప్రభుత్వం కల్పించనుంది. పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంపూర్ణ హక్కు కల్పిస్తూ రెగ్యులరైజేషన్ పట్టాలిస్తున్న భూముల మార్కెట్ విలువ సుమారు రూ. 24,297 కోట్లుగా ఉంటుందని అంచనా. సంపూర్ణ హక్కులు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం పంపిణీ చేయబోతోన్న పట్టాల ద్వారా బీసీలు 12093, ఓసీలు 6130, ఎస్సీలు 4546, ముస్లిం బీసీలు 955, ఎస్టీలు 333 కుటుంబాలకు లబ్ధిచూకూరనుంది.

నియోజకవర్గాల వారీగా లబ్ధిదారుల సంఖ్య:

విజయవాడ (తూర్పు) - 7990
విజయవాడ (పశ్చిమం) - 7465
విజయవాడ (సెంట్రల్) - 5815
గన్నవరం - 602
జగ్గయ్యపేట - 1135
మైలవరం - 981
నందిగామ - 54
తిరువూరు - 15

# అన్నమయ్య జిల్లాలో హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టు రద్దు వెనుక మతలబు ఏంటి

అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలోని మూడు గ్రామాల పరిధిలో 18 నెలల క్రితం ప్రతిపాదించిన పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టును అర్ధాంతరంగా రద్దు చేస్తూ జీవో ఇవ్వడం ఏంటని భూమన ప్రశ్నించారు. అప్పట్లో పర్యావరణహిత ప్రాజెక్టుగా దీన్ని చెప్పుకున్న సీఎం చంద్రబాబు.. ఇప్పుడు మాత్రం అదే పర్యావరణ సమస్యల పేరు చెప్పి రద్దు చేయడం వెనుక కుట్ర దాగుందన్నారు. ఆ మతలబు ఏంటో బయటపెట్టాలని భూమన కరుణాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్త పారిశ్రామిక విధానం తెచ్చినట్లు కనిపిస్తోంది. ఆర్భాటంగా పరిశ్రమ వస్తుందని ఓ ప్రకటన ఇవ్వడం, చివరికి రద్దు చేయడం టీడీపీ ప్రభుత్వ కొత్త పెట్టుబడి విధానంలా కనిపిస్తోంది. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఎప్పుడూ, ఎక్కడా లేని విధంగా ఈ కొత్త విధానాన్ని చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తోంది. సరిగ్గా 18 నెలల క్రితం ఈ ప్రభుత్వం.. 10,300 కోట్ల తో అన్నమయ్య జిల్లా నందలూరు మండలం చింతకుంట పాలెం, మంటపం పల్లె, కొమ్మూరు గ్రామాల్లో పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్లు గతేడాది ఫిబ్రవరి 7న జీవో ఇచ్చింది. దీని ద్వారా దాదాపు 3 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని, పర్యావరణ సహిత విద్యుత్ ఉత్పత్తి చేస్తామని ప్రకటించింది. కానీ నిన్న అర్ధరాత్రి ఈ ప్రాజెక్టును రద్దు చేస్తున్నట్లు ఓ జీవో విడుదల చేసింది. అంటే 10, 300 కోట్ల ప్రతిపాదిత ప్రాజెక్టును రద్దు చేస్తూ అర్ధరాత్రి 2 గంటలకు చీకటి జీవో ఇచ్చారు. గతంలో మొదటి జీవో ఇచ్చినప్పుడు రాయలసీమకు తలమానికమని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పుడు మాత్రం అర్ధరాత్రి ఈ ప్రాజెక్టును మాయం చేసింది. పర్యావరణ సమస్యలు ఉన్నాయి, టైగర్ జోన్ సున్నిత ప్రాంతం కాబట్టి సమస్యలు ఉన్నాయని చెప్పి ఇప్పుడు ఈ ప్రాజెక్టు రద్దు చేశారు. కుందేళ్లు కూడా తిరగని చిట్టడవి, తొండలు, పావురాళ్లకు ఆవాసమైన ప్రాంతంలో ఈ ప్రాజెక్టు ఉంది. అనుమతులు ఇచ్చినప్పుడు ఈ ప్రాజెక్టు పర్యావరణ సమతౌల్యం దెబ్బతీస్తోందని తెలియదా ? పోలవరం, శ్రీశైలం, భాక్రా నంగల్ వంటి ప్రాజెక్టులే అన్ని అనుమతులతో నిర్మించారు. కానీ పర్యావరణ సమతౌల్యత లేదని తెలిసినా ప్రాజెక్టు మొదలుపెట్టి చివరికి రద్దు చేసింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సృష్టికర్త లోకేష్ పాలసీల వల్ల రాష్ట్రానికి నష్టమే జరుగుతోంది, వారి విధానాల వల్ల రాష్ట్రం నుంచి కంపెనీలు తరలిపోతున్నాయి. ఈ ఏడాది జూన్, జూలైలో టాటా ఇంగాట్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్టు ఒడిశాకు తరలిపోయింది. వెబ్ సోల్ అనే కంపెనీ పశ్చిమ బెంగాల్ కు తరలిపోయింది. ఇంకా ఎన్నో కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. మీ అనాలోచిత నిర్ణయాల వల్లే కంపెనీలు ఇతర రాష్ట్రాలు తరలిపోతున్నాయి. ఇవన్నీ మీ కమిషన్లకు భయపడి తరలిపోతున్నాయా లేక ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా తేలాల్సి ఉంది. విశాఖలో జరిగిన పార్ట్ నర్ షిప్ సమ్మిట్ లో పత్రికా ప్రకటనలు, రీల్స్ కోసమే పనికొస్తున్నాయే తప్ప ఆచరణలో ఏ భారీ ప్రాజెక్టూ రావడం లేదు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల ఆకర్షణ కోసమంటూ లోకేష్ విదేశాల్లో తిరగడం, భారీ ప్రాజెక్టులు తరలివస్తున్నాయని చెప్పడం చూస్తున్నాం. కానీ అన్నమయ్య జిల్లాలో గతంలో తెస్తామని చెప్పిన పంప్డ్ హైడ్రో ప్రాజెక్టును ఎందుకు రద్దు చేశారో అసలు కారణాలు చెప్పాలి. ఇది దేశంలోనే గొప్ప ప్రాజెక్టు, 3 వేల ఉద్యోగాలు తెస్తామని గొప్పలు చెప్పి ఇప్పుడు ఎందుకు రద్దు చేయాల్సి వచ్చింది. అంటే ప్రాజెక్టు ప్రకటనకు ముందుగా పూర్తి వివరాలు ప్రజల ముందు పెట్టాలన్న ఇంగితం మీకు లేకుండా పోతోంది.

# ఆధార్ కార్డుతో మద్యంషాపు లైసెన్సుకు అప్లై చేసుకోవచ్చు

కేటాయింపుల్లో ఎలాంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు. మద్యాన్ని కల్తీ చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలని ప్రయత్నించినవారిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని, ఎక్సైజ్ సురక్షా యాప్ లో మద్యం బాటిల్ ను స్కాన్ చేసి.. దాని పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునన్నారు. వైసీపీ హయాంలో మద్యం పాలసీని పూర్తిగా అవినీతిమయం చేశారని ఆరోపించిన మంత్రి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 80 శాతం కొత్త బ్రాండ్లను తీసుకొచ్చామని తెలిపారు. ఆల్కహాల్ తక్కువగా ఉండే మద్యాన్ని ప్రమోట్ చేయాలని సీఎం చంద్రబాబు సూచించారని, దానిపైనే దృష్టి సారించామని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీని తీసుకువచ్చామని, ఇకపై కల్తీలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సిండికేట్లు లేకుండా చేస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మద్యం షాపుల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారని తెలిపారు. శనివారం విశాఖపట్నంలో ఉత్తరాంధ్ర ఎక్సైజ్ శాఖ అధికారులతో మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పర్మిట్ రూమ్స్‌కు అనుమతి ఇస్తున్నామని తెలిపారు. అన్‌ఆథరైజ్డ్ షాపులను అనుమతించమని పేర్కొన్నారు.మద్యం షాపులన్నీ ట్రాకింగ్ మెథడ్‌లో పంపిణీ చేస్తామని అన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ గతంలో ఆరోపణలు చేశారని.. ఈ నేపథ్యంలో సురక్ష యాప్ ద్వారా ట్రాక్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. గతంలో పాలసీ మొత్తం అవినీతిమయమని అన్నారు. టాప్ బ్రాండ్స్ మాత్రం అనుమతి ఇస్తున్నామని చెప్పారు. ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.3,562 మద్యం షాపులకు టెండర్స్ పిలిచామని చెప్పారు. 2,929 మద్యం షాపులు రెన్యువల్ చేసుకున్నారని అన్నారు. 804 షాపులు నోటిఫై చేస్తున్నామని వివరించారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు అప్లికేషన్స్ స్వీకరిస్తామని తెలిపారు. అక్టోబర్ 5వ తేదీన డ్రా తీస్తామని పేర్కొన్నారు. 2014 - 19లో టీడీపీ ప్రభుత్వం మద్యం విధానంలో మంచి పాలసీ చేశామని గుర్తు చేశారు. అయితే 2019 -24 మధ్య ఏమీ జరిగిందో అందరూ చూశారని అన్నారు. పాత షాపుల గడువు ముగియడటంతో మళ్లీ మద్యం నూతన విధానం తీసుకొచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.ఒక షాపునకు నాలుగు కంటే తక్కువ అప్లికేషన్లు వస్తే ఆటోమేటిక్‌గా రద్దు అవుతుందని ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు. ఎక్సైజ్ కొత్త పాలసీని కేబినెట్ ప్రతిపాదించిందని గుర్తు చేశారు. కొన్ని షాపులు రెన్యువల్ చేశామని.. కానీ మిగిలిన వాటికి టెండర్స్ పిలిచామని చెప్పారు. మద్యం షాపు కోసం దరఖాస్తు చేసుకునే అప్లికేషన్ ఫీజు రూ.3 లక్షలు పెట్టామన్నారు. అక్టోబర్ 5వ తేదీన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డ్రా తీస్తామని ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు.కొనుగోలు, రవాణా, మిల్లింగ్ ప్రక్రియకు సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా 2,619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. సేకరణ ప్రక్రియ కోసం 24 వేల మంది సిబ్బందిని నియమించగా, కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించేందుకు 31 వేల వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్టు వెల్లడించారు. ఈసారి రైతులకు రవాణా ఖర్చులు కూడా చెల్లించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా పంట దిగుబడులు, తద్వారా ధాన్యం సేకరణ అంచనాలు తగ్గినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అయినప్పటికీ, రైతుల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా సకాలంలో కొనుగోలు చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదు

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సత్తూరి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు.కేసీఆర్ ప్రజల తీర్పును గౌరవించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని కేటీఆర్ అనారు. మూడేళ్లుగా కేసీఆర్ ప్రజల్లోకి రాకపోయినా గల్లీ గల్లీలో ఆయన పాటలు వినిపిస్తునాయని పేర్కొనారు.కేసీఆర్ హయాంలో రైతులు నాట్లు వేసే సమయానికే రైతుబంధు డబ్బులు ఖాతాల్లో పడేవని కేటీఆర్ చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదని ఆరోపించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలతో పాటు హామీలనీ అమలు చేస్తామని చెప్పి ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు.ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని భావించారని కేటీఆర్ అనారు. కానీ పరిస్థితి 'అన వస్త్రానికి పోతే ఉన వస్త్రం పోయినట్లు' తయారైందని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించిన నాయకుడు కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు.2028 ఎనికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 28 నుంచి చేపట్టే పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.చాలా కాలం తర్వాత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ థియేటర్‌లో సినిమా చూడనునారు. నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్లో తెరకెక్కిన లేటెస్ట్ సెన్సేషనల్ మూవీ 'ది ప్యారడైజ్'ను శనివారం రాత్రి వీక్షించబోతునట్లు ఆయన స్వయంగా వెల్లడించారు. నాని తనకు ఇష్టమైన నటుల్లో ఒకరని పేర్కొనారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా ద్వారా ఈ విషయాని పంచుకునారు. సినిమా విజయం సాధించిన నేపథ్యంలో చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.గోదావరిఖని బ్యాక్‌డ్రాప్‌లో రూపుదిద్దుకున ఈ చిత్రంలో కేటీఆర్ థియేటర్‌కు వెళ్లడానికి కేవలం సినిమాపై ఉన ఇష్టమే కాకుండా, మరొక ప్రధాన కారణం కూడా ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఈ సినిమాలో ప్రియదర్శి పోషించిన 'ఎమ్మెల్యే శంకరన' పాత్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పోకడలను, ఆయన శైలిని పోలి ఉందనే టాక్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. కథను కీలక మలుపు తిప్పే ఈ పాత్ర చుట్టూనే గత కొని రోజులుగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతుండటంతో.. కేటీఆర్ ఈ సినిమాను స్వయంగా చూసేందుకు సిద్ధమవడం ప్రస్తుతం ప్రాధాన్యత సంతరించుకుంది. రిజర్వాయర్లను నింపాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం లేఖను రాశారు.ఇప్పటికైనా కళ్లు తెరచి , చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం లేదని పేర్కొన్నారు.

నేటి శుభోదయ

జనరల్ న్యూస్

సోమవారం - 28 - సెప్టెంబర్ - 2026

## వరద పరిస్థితులపై క్షేత్రస్థాయిలో పర్యటించిన ప్రాజెక్ట్ అధికారి

- వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు

అన్ని విధాలా సహాయం అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి



చింతూరు, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ ::: చింతూరు డివిజన్‌లో గోదావరి, శబరి నదుల వరద పరిస్థితులను ప్రాజెక్ట్ అధికారి, ఐటీడీఏ చింతూరు శ్రీ శుభం నోఖ్వాల్, ఐఏఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కూనవరం వంతెన వద్ద గోదావరి--శబరి నదుల సంగమ ప్రాంతంలో వరద ప్రవాహ పరిస్థితిని పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నది మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగులకు చేరుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్ట్ అధికారి సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వరద ప్రభావిత ప్రజలకు అవసరమైన సహాయక చర్యలను వేగవంతం చేయాలని, కూనవరం మండల స్థాయి బృందాలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సహాయాన్ని తక్షణమే అందించాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సిబ్బందిని అప్రమత్తం చేసి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ప్రాజెక్ట్ అధికారి కన్నాయిగూడెం నుంచి చింతరేగుపల్లి బ్లాక్ పాయింట్ వరకు పర్యటించి, బ్లాక్ పాయింట్ వద్ద దేశీ పడవల లభ్యతను పరిశీలించారు. వరద పరిస్థితుల్లో రవాణాకు ఇబ్బందులు ఏర్పడే ప్రాంతాల్లో ప్రజలను సురక్షితంగా తరలించేందుకు అవసరమైన పడవలు, ఇతర సహాయక వనరులు సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు అందించేందుకు చర్యలు చేపట్టామని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. కంది పప్పు, పామాయిల్, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు తదితర నిత్యావసర సరుకులను ఒకటి లేదా రెండు రోజుల్లో వరద ప్రభావిత ప్రజలకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.వరద పరిస్థితుల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే గ్రామస్థాయి లేదా మండలస్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.వరద పరిస్థితులకు సంబంధించిన సహాయం కోసం కంట్రోల్ రూమ్ నంబర్లు: డివిజనల్ కంట్రోల్ రూమ్: 9490026397, 8121729228 కూనవరం మండలం: 9652814712 వీఆర్ పురం మండలం: 8008100892 చింతూరు మండలం: 9492527695 ఎటపాక మండలం: 8332085268, 9247249818 ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం లేకుండా వరద నీటిలోకి వెళ్లరాదని, అధికారుల సూచనలు పాటించాలని అధికారులు సూచించారు. వరద ప్రభావిత ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు జిల్లా, డివిజన్, మండల మరియు గ్రామస్థాయి యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటపాక యూనిట్--1 ఎస్‌డీసీ జి. బాలకృష్ణ, కూనవరం యూనిట్--2 ఎస్‌డీసీ వెంకటేశ్వర్లు, వీఆర్ పురం యూనిట్--2 ఎస్‌డీసీ అంజనేయులు, వీఆర్ పురం తహసీల్దార్ సరస్వతి, ఎటపాక సీఐ కృష్ణ, వీఆర్ పురం ఎస్ఐ షేక్, కూనవరం ఎస్ఐ రామకృష్ణతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ప్రత్యేక కార్యాచరణ

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల :ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 27 ;నేటి శుభోదయ మాచర్ల: పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. పట్టణాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ వార్డుల వారీగా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఆదివారం మాచర్ల పట్టణంలోని 11, 12, 13, 14వ వార్డుల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన నిర్వహించారు. రోప్‌లైన్, ఎస్సీ, చెంచు, గౌడ, ఎర్రగడ్డ, విశ్వబ్రాహ్మణ కాలనీల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలపై వివరాలు సేకరించారు. అనంతరం ఆయా వార్డుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని, గుర్తించిన సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వార్డుల వారీగా అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ కాలనీలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గన్నోజు శంకరాచారి, బాలకృష్ణాచారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కజ్జం సైదయ్య, మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్‌కుమార్, శశిరెడ్డి, షేక్ జానీ, చెన్నకేశవులు, భవాని శంకర్, జంధ్యాల సత్యనారాయణ, వేముల గంగమ్మ, శంకర్ నాయక్, మల్లెల శివశంకర్, డేవిడ్ చెన్నయ్య, గడ్డం అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడుకుందాం
## పర్యావరణ పరిరక్షణే మనందరి ధ్యేయం



అనంత పురం సెప్టెంబర్ 27 నేటి శుభోదయ : ప్రకృతిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, పర్యావరణాన్ని కాపాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి మండలం అమగొండ పాల్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సత్యసాయి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో అమగొండపాలెం రిజర్వ్ ఫారెస్ట్ లో ఆదివారం నిర్వహించిన 3కే ఎకో వాక్, బర్డ్ వాచ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రకృతి అందాలను, పక్షుల జీవన విధానాన్ని పరిశీలిస్తూ పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణే మనందరి ధ్యేయంగా ఉండాలని అన్నారు. అడవులు, చెట్లు, వన్యప్రాణులు, పక్షులను సంరక్షించడంతో పాటు ప్రకృతి వనరులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టపర్తిని ప్రపంచ పర్యాటక రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందే ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృషితో అమగొండ పాల్యంలో రూ.2 కోట్లతో ఎకో పార్కు అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఎకో పార్కు పూర్తయితే పర్యాటకులకు, ప్రకృతి ప్రేమికులకు ఆకర్షణీయమైన ప్రదేశంగా మారడంతో పాటు స్థానికంగా పర్యాటక రంగానికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు. ప్రకృతి, ఆధ్యాత్మికత, పర్యాటక రంగాల సమన్వయంతో పుట్టపర్తిని మరింత అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరిస్తూ మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. పల్లె వ్యక్తిగత సహాయకుడికి పరామర్శ..అనంతరం బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రశాంతి గ్రామ్ కాలనీలో ఇంటి వద్ద చికిత్స పొందుతున్న మాజీ మంత్రి పల్లె వ్యక్తిగత సహాయకుడు మోపూరి సురేష్‌ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వైద్యుల సలహా మేరకు వైద్య మందులు వాడి త్వరగా కోలుకొని ఆరోగ్య జీవితం పొందాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు కార్యకర్తలు, ప్రకృతి ప్రేమికులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురు టీడీపీ కార్యకర్తలను
## పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



కొత్తచెరువు, సెప్టెంబర్ 27: కొత్త చెరువు మండలానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, టీడీపీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు.కొత్తచెరువు మండలంలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సుధాకర్‌ను మాజీ మంత్రి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మామిళ్లకుంట క్రాస్‌కు చెందిన వెంకటరాముడు భార్య అనసూయమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకొని ఆ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సాధారణ జీవితం గడపాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి మా అజెండా... అరాచకానికి తావు లేదు!

-- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల : ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 27 ;నేటి శుభోదయ : మాచర్ల: నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎంఎస్ఎంఈ పార్కు వద్ద జల్‌జీవన్ మిషన్ నిధులతో రాయవరం జంక్షన్ నుంచి కారంపూడి వరకు నిర్మించనున్న పల్నాడు గ్రిడ్ వాటర్ పైప్‌లైన్ పనులకు ప్రత్యేక పూజలు చేసి శంకుస్థాపన చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టుతో రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రూ.36 వేల కోట్లతో చేపట్టనున్న 36 ప్రాధాన్యత సాగునీటి ప్రాజెక్టుల జాబితాలో వరికపూడిశెలకు చోటు లభించడం గర్వకారణమన్నారు. వచ్చే ఏడాది నాటికి నియోజకవర్గంలో సాగు, తాగునీరు పుష్కలంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.మాచర్ల మున్సిపాలిటీలో ఘన వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడంతో పాటు పట్టణ విద్యుత్ దీపాల నిర్వహణను పీపీపీ విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ముందుకు సాగుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి అంటే నాయకుల వ్యక్తిగత అభివృద్ధి కాదని, ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందితేనే సమగ్ర ప్రగతి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.వైసీపీ హయాంలో జరిగిన అరాచకానికి ఇక తావులేదని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ మాచర్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలోచీజజ ప్రాజెక్ట్ మేనేజర్ మహేంద్ర, సీనియర్ ఇంజనీర్ రాంబాబు ,ఇంజనీర్లు కిరణ్, సురేష్ టీడీపీ నాయకులు కజ్జం సైదయ్య, కొమెర దుర్గారావు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, కూనిశెట్టి రామకృష్ణ, వజ్రం నాయక్, బృంగ శ్రీను, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



దుర్గి రూరల్: సెప్టెంబర్ 27;నేటి శుభోదయ: పురాతన ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అవసరమైన పనులు చేపడతామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఆదివారం దుర్గి మండలం తేరాల గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ సిద్ధేశ్వరస్వామి ఆలయాన్ని ఆయన సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అభివృద్ధికి అవసరమైన పనులు, మౌలిక వసతులపై గ్రామస్థులు, వేద పండితులను అడిగి తెలుసుకున్నారు. పరశు రాముడి చేత ప్రతిష్ఠించబడి పూజలు అందుకుంటున్న శ్రీ సిద్ధేశ్వరస్వామి ఆలయానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆలయ ప్రాచీనతను కాపాడుతూ భక్తులకు అవసరమైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుజ్జుల పాపిరెడ్డి, ఎలీషా, ఆలయ పూజారి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం.. ప్రాణదానంతో సమానం



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 27; నేటి శుభోదయ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా మాచర్ల పట్టణంలో ఆదివారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతికుమార్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.

కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా ఎన్‌టీఆర్ జిల్లా ఇన్‌చార్జి కె. హనుమంత్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రక్తదానం దానాల్లోకెల్లా గొప్పదని, రాజకీయ నాయకులు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ కావాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి సురేష్, మాజీ మాచర్ల అసెంబ్లీ కో-కన్వీనర్ కాశీపతి, శివకోటయ్య, నవీన్, నీరజ్, సైదులు, శివకోటయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## "పడాలలో వైసీపీ ఎన్నికల సన్నాహక కార్యక్రమం
## నిర్వహించిన వైసీపీ ఇన్చార్జ్ వడ్డీ రఘురామ నాయుడు"



తాడేపల్లిగూడెం రూరల్ సెప్టెంబర్ 27 (నేటి- శుభోదయ) త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పడాల గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో తాడేపల్లిగూడెం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ పరిస్థితులు, స్థానికంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఎన్నికల సన్నాహాలపై నాయకులు, కార్యకర్తలతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వైసీపీ జెండా ఎగరవేయాలని ప్రతి ఒక్కరు కూడా యుద్ధంలో సైనికులు వలె పార్టీకి అంకితభావం పనిచేసి పార్టీ విజయం గా కృషి చేయాలని ఆయన అన్నారు. పడాల గ్రామానికి చెందిన కొంతమంది టీడీపీ నాయకులు వడ్డి రఘురామ్ నాయుడు పనితీరుపై ఆకర్షితులై, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఈ వడ్డి రఘురామ్ నాయుడు పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పడాల గ్రామంలో స్థానికంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎన్నికల నిర్వహణ సన్నాహక కార్యక్రమాలను జరుగుతున్నాయని రఘురాం నాయుడు కి కార్యకర్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గారపాటి నానాజీ, రూరల్ వైసిపి అధ్యక్షులు చిట్టూరి బాపన్న, అశోకు దొర, మేడపాటి కిరణ్ కుమార్ రెడ్డి, కర్రి శివారెడ్డి, సబితి బ్రహ్మయ్య మరియు వైసీపీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ భీమేశ్వర
## స్వామి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు

-ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-అక్టోబర్ 11 నుండి 21 వరకు 11 రోజుల పాటు శరన్నవరాత్రి మహోత్సవాలు



గుడివాడ సెప్టెంబర్ 27 నేటి శుభోదయ: అమ్మవారి ఆశీస్సులతో ఈ ఏడాది శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరగాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు.గుడివాడలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదివారం ఆవిష్కరించారు.గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో ఆలయ ఈవో కందుల గోపాలరావు, అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే రాము ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం కూటమి నాయకులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు.కార్యక్రమం ప్రారంభంలో వేద పండితులు ఎమ్మెల్యే రాముకు వేద ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారి శేష వస్త్రంతో ఎమ్మెల్యే రామును సత్కరించారు.ఈ సందర్భంగా అక్టోబర్ 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న శరన్నవరాత్రి మహోత్సవాల కార్యక్రమాలను ఈవో కందుల గోపాలరావు ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్లపై చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూశరన్నవరాత్రి మహోత్సవాలు కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదని, గుడివాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ఉత్సవాలను నిర్వహించాలన్నారు.అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఉత్సవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇస్తూనే అందరికీ సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.అమ్మవారి ఆశీస్సులతో గుడివాడలో శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. అమ్మవారి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.అమ్మవారి ఆశీస్సులతో గుడివాడ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ప్రజలందరిపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల గోపాలరావు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, అభివృద్ధి కమిటీ సభ్యులు, వేద పండితులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "స్వచ్ఛత హి సేవ లో భాగంగా శశి వాకర్స్ గ్రౌండ్ లో
## శుభ్రతా కార్యక్రమం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు"



తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 27 (నేటి- శుభోదయ) తాడేపల్లిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛత హిసేవ 2026 లో భాగంగా ఈరోజు శశి వాకర్స్ గ్రౌండ్లో శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు పాల్గొని చీపురు పట్టి గ్రౌండ్ ను శుభ్రం చేశారు.సిబ్బందితో కలిసి గ్రౌండ్ లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,చెత్తా చెదారాన్ని తొలగించారు. వాకర్స్ గ్రౌండ్ కు వచ్చే ప్రజలకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ బాధ్యత అని, ప్రజలు కూడా గ్రౌండ్ లో చెత్త వేయకుండా పరిశుభ్రతను కాపాడాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది, వాకర్స్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ జగన్మాత సన్నిధిలో పోటెత్తిన భక్తులు





విజయవాడ, సెప్టెంబర్ 27 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన జగన్మాత శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.తెల్లవారుజాము నుంచే తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున రావడంతో క్యూలైన్లు, ప్రధాన ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడాయి.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో వేచి ఉండే సామాన్య భక్తులకు శీఘ్రగతిన అమ్మవారి దివ్య దర్శనం కల్పించేందుకు ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఉదయం 11:00 గంటల నుండి అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలుపుదల చేసి, మధ్యాహ్నం వరకు లఘు దర్శనాలను మాత్రమే కొనసాగించారు.దేవస్థానం ఈవో వి.కె. శీనా నాయక్ క్షేత్రస్థాయిలో పర్యటించి క్యూలైన్లు పరిశీలించారు.భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆలయ అధికారులకు, సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు వినియోగించే లిఫ్టుల వద్ద భక్తుల రద్దీ పెరగడంతో, అక్కడ తోపులాటలు జరగకుండా భద్రతా సిబ్బందికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించి రాకపోకలను క్రమబద్ధీకరించారు. ఆదివారం పురస్కరించుకుని ఆలయంలో సంప్రదాయబద్ధంగా విశేష "సూర్యోపాసన సేవ" నిర్వహించారు. ఆర్జిత సేవలు జరిగే అన్ని ప్రాంగణాల్లోనూ భక్తుల రద్దీ విశేషంగా కనిపించింది.ఎండ వేడిమి ప్రభావం దృష్ట్యా క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం భక్తులకు చల్లని మంచినీటిని అందించేలా చర్యలు చేపట్టారు. నూతన అన్నదాన భవనంలో భక్తులందరికీ వేడివేడి అన్నప్రసాద వితరణతో పాటు, దర్శనానంతరం భక్తులందరికీ ఉచిత ప్రసాదం నిరాటంకంగా అందేలా ఈవో ఏర్పాట్లు చేశారు.

# దసరా ఉత్సవాల్లో విజయవాడ వైభవం

## 30వ తేదిన పేదలకు పట్టాభిషేకం

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటిపట్టాలు అందచేస్తాం

**లబ్ధిదారులకు బొట్టు పెట్టి కార్యక్రమానికి ఆహ్వానించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్ దంపతులు**



విజయవాడ, సెప్టెంబర్ 27 (నేటి శుభోదయ):-ఈ నెల 30వ తేదిన అజిత్‌సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించనున్న పేదలకు పట్టాభిషేకం కార్యక్రమానికి అర్హులైన ప్రతి ఒక్కరూ హాజరు కావాలని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్, గద్దె అనురాధ కోరారు. ఆదివారం ఉదయం తూర్పులోని క్రీస్తురాజుపురంలో 30వ తేది నిర్వహించనున్న పట్టాల పంపిణీ కార్యక్రమానికి లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి బొట్టు పెట్టి వారిని ఆహ్వానించారు. గద్దె రామమోహన్‌తో పాటుగా గద్దె అనురాధ లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి బొట్టు పెట్టి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె, గద్దె అనురాధ మాట్లాడుతూ నగరంలో పేద ప్రజలకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని 'పేదలకు పట్టాభిషేకం' పేరుతో ఈ నెల 30వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఒక్కో కుటుంబం ఆధీనంలో ఉన్న స్థలాన్ని రిజిస్టర్డ్ పట్టాగా అందిస్తోందన్నారు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం గజం రూ.లక్ష చొప్పున 50 గజాల విలువ దాదాపు రూ. 50 లక్షలను, 220 గజాలు పొందిన లబ్ధిదారునికి అయితే రూ. 2 కోట్ల 20 లక్షల విలువైన ఆస్తి దక్కినట్లేనని చెప్పారు. ఇది బ్యాంకు డిపాజిట్ లా అవసరానికి ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయంతో ఇప్పుడు ప్రతి లబ్ధిదారుడు ఇది నా భూమి, నా ఇల్లు అని గర్వంగా ప్రకటించుకునే పరిస్థితిని కల్పించారన్నారు. పట్టాల పంపిణీ పేదలకు దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి నాలుగు పండగలు ఒకేసారి వచ్చినంత సంతోషాన్ని ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో తమ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. లబ్ధిదారులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్, గద్దె అనురాధ కోరారు. ఈ కార్యక్రమంలో గద్దె రాజేష్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, మూప్పూరి కళ్యాణి, నందిపాటి దేవానంద్, కాకాని తరుణ్, దయాల శీరీషా గాంధీ, బచ్చులకూరి అజయ్‌కుమార్, దోమకొండ రవి, యలమంచిలి రాజేష్, ఆలుబల్లి రామకృష్ణ, చిరుకూరి మల్లిఖార్జునరావు, షరీఫ్, రాచమల్ల ఆంజనేయలు, కోడూరు సుబ్రమ్మాణ్యం, షేక్ షకీలా, గల్లా రవి తదితరులు పాల్గొన్నారు.

## రాధా మాధవ్ అపార్ట్మెంట్ లో కల్పవృక్షాన్ని నాటిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్ దంపతులు



విజయవాడ, సెప్టెంబర్ 27 (నేటి శుభోదయ):-ఎంతో చారిత్రక ప్రాధాన్యతతో పాటు ఔషధ విలువలతో కూడిన కల్పవృక్షాన్ని నాటే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ చెప్పారు.తూర్పులోని పిన్నమనేని పాలిటెక్నిక్ రోడ్డులో ఉన్న జీవీ రాధా మాధవ్ అపార్ట్మెంట్ లో కల్పవృక్షాన్ని నాటే కార్యక్రమం ఆదివారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ మోహన్, గద్దె అనురాధ, గద్దె రాజేష్ హాజరై వృక్షం దగ్గర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఔషధ గుణాలు ఉన్న ఈ కల్ప వృక్షాన్ని నగరంలో ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కల్ప వృక్షం ఎన్నో వేల సంవత్సరాలు సజీవంగా ఉంటుందని చెప్పారు. హిమాలయాల్లో150 సంవత్సరాలకు పైగా జీవించే ఈ కల్పవృక్షం దగ్గర ఋషులు, మునులు కూర్చుని తపస్సు చేస్తూ పూర్తిస్థాయి ఆరోగ్యంగా జీవిస్తున్నారని అన్నారు. ఈ మొక్కను తాకడం వల్ల ఆరోగ్యం లభిస్తుందని అదృష్టం కూడా కలిసి వస్తుందని అనేకమంది నమ్ముతారని చెప్పారు. ఈ కల్పవృక్షం చెట్టు కింద నిలబడి గాలిని పీల్చడం ద్వారా శ్వాసకోశ సమస్యలు పరిష్కారం అవడమే కాకుండా ఈ కల్పవృక్షం ఆకు రసం తాగితే అనేక రోగాలు దూరం అవుతాయని చెప్పారు. గద్దె అనురాధ మాట్లాడుతూ అనేక పోషక విలువలు ఉన్న కల్పవృక్షాన్ని నగరంలోని అపార్ట్మెంట్ ఆవరణలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ మొక్కను ఇంటి పరిసరాలలో పెంచుకోవడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని చెప్పారు. పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ మాట్లాడుతూ కల్పవృక్షం గురించి సోషల్ మీడియాలో తెలుసుకుని తాను తన ఫామ్ హౌస్ లో మొదటగా ఈ కల్పవృక్షాన్ని నాటానని చెప్పారు. ఆ తర్వాత ఎమ్మెల్యే గద్దె ఇంటి ఆవరణలో కూడా ఈ మొక్కను తాను తెచ్చి పెట్టానని అన్నారు. పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ, సినీ నటుడు ప్రభాస్ ఇంటి ఆవరణలోనే ఈ మొక్కలు ఉన్నాయని , ఈ మొక్క ప్రయోజనాల గురించి తాను తెలుసుకొని, చైనా నుంచి ఈ మొక్కలను తెప్పిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జీవి రాధా మాధవ్ అపార్ట్మెంట్ వాసి చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ అపార్ట్మెంట్ ఆవరణలో కల్పవృక్షాన్ని నాటడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. పురాణాల పరంగా కూడా ఈ కల్పవృక్షానికి ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. ఈ మొక్క చుట్టూ ప్రదక్షిణ చేయడం వల్ల నెగటివ్ మైండ్'సెట్ పోయి పాజిటివ్ ఆలోచనలు వస్తాయన్నారు. ఈ కల్పవృక్షాన్ని చైనా నుంచి తెప్పించి తమకు బహుకరించిన పుట్టగుంట సతీష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కీర్తి రావు, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, అనూప్, ప్రతాప్, గద్దె బుచ్చి తిరుపతయ్య, సి ఛానల్ ఎండి రమేష్ బాబు, సాంబశివరావు, ప్రమోద్, నరేంద్ర జైన్, కమలేష్ జైన్ సంజయ్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

### విజయవాడ ఉత్సవ్, సరస్సు మేళకు ఘన ఏర్పాట్లు ఎంపీ కేశినేని చిన్ని




విజయవాడ, సెప్టెంబర్ 27 (నేటి శుభోదయ):-దసరా దేవీ నవరాత్రుల సందర్భంగా విజయవాడలో భక్తులు, పర్యాటకులు, కళాభిమానులను ఆకట్టుకునేలా విజయవాడ ఉత్సవ్, జాతీయ సరస్సు మేళను ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు విజయవాడ ఎంపీ, ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు.విజయవాడలో మీడియాతో ఎంపీ చిన్ని మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు విజయవాడకు తరలివస్తారని, దుర్గమ్మ ఆశీస్సులతో విజయవాడ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గత ఏడాది విజయవాడ ఉత్సవ్‌ను వైభవంగా నిర్వహించామని, ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా లక్షలాది మంది ప్రజలు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారని గుర్తుచేశారు. ప్రజల సహకారంతో గత ఏడాది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.ఈ ఏడాది దేవీ నవరాత్రుల సందర్భంగా అక్టోబర్ 11 నుంచి 20 వరకు విజయవాడ ఉత్సవ్ నిర్వహించనున్నట్లు ఎంపీ చిన్ని వెల్లడించారు. అదే సమయంలో అక్టోబర్ 8 నుంచి 23 వరకు జాతీయ సరస్సు మేళ కొనసాగుతుందని తెలిపారు. విజయవాడలోని 18 ఎకరాల పున్నమి ఘాట్ పరిధిలో సరస్సు మేళ, విజయవాడ ఉత్సవ్‌లను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. మాకినేని బసవపున్నయ్య స్టేడియంలోనూ పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఎంపీ తెలిపారు.విజయవాడను సాంస్కృతిక, కళల రాజధానిగా మరోసారి చాటి చెప్పేలా ఈ ఉత్సవాలను నిర్వహించనున్నామని ఎంపీ చిన్ని తెలిపారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులను ఉత్సవాలకు ఆహ్వానిస్తున్నామని, ఆయా రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.సరస్సు మేళ, విజయవాడ ఉత్సవ్, అమ్మవారి దర్శనం.. ఈ మూడు కార్యక్రమాలను ఒకే పర్యటనలో ఆస్వాదించేలా అతిథులు, సందర్శకుల కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఉదయం కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని, సాయంత్రం విజయవాడ ఉత్సవ్, సరస్సు మేళలో పాల్గొనేలా ప్రజలు తమ రెండు రోజుల షెడ్యూల్‌ను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.విజయవాడ ఉత్సవ్‌లో పది రోజుల పాటు వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రుచికరమైన వివిధ ప్రాంతాల వంటకాలతో ప్రత్యేక ఫుడ్ ఫెస్టివల్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మైసూరు ఏనుగులను విజయవాడకు తీసుకువచ్చే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని వెల్లడించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఉత్సవాల నిర్వహణను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారని ఎంపీ చిన్ని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తారని చెప్పారు. భక్తులు, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా, భద్రత, పారిశుధ్యం, తాగునీరు తదితర అన్ని అంశాల్లో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.నేడు అంబేద్కర్ కళా వేదికలో విజయవాడ ఉత్సవ్ కర్టన్ రైజర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల్లో నిర్వహించబోయే వివిధ కార్యక్రమాలను మంత్రులు, అధికారులు వివరించనున్నారని చెప్పారు. ఉత్సవాల పూర్తి వివరాలను డ్రాఫ్ట్ రూపంలో మీడియాకు అందిస్తామని తెలిపారు.విజయవాడ ఉత్సవ్‌ను కేవలం ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా దాతలు, సంస్థలు, వివిధ వర్గాల సహకారంతో నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎంపీ తెలిపారు. భవిష్యత్‌లో స్వయం సమృద్ధి (సెల్ఫ్-సస్టైనింగ్) మోడల్‌లో విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.ప్రజలు, మీడియా నుంచి వచ్చే విలువైన సలహాలు, సూచనలను స్వీకరించి ఉత్సవాలను మరింత మెరుగ్గా నిర్వహిస్తామని ఎంపీ చిన్ని తెలిపారు. విజయవాడకు వచ్చే భక్తులు, పర్యాటకులు ఆధ్యాత్మికతతో పాటు కళలు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆహార వైవిధ్యాన్ని ఆస్వాదించేలా ఈ ఉత్సవాలను రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.దసరా సందర్భంగా విజయవాడకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మికమైన, సాంస్కృతిక అనుభూతిని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు.

## గుత్తి కోటను అభివృద్ధి చేయడమే లక్ష్యం

**ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**




అనంతపురం సెప్టెంబర్ 27 నేటి శుభోదయ : నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని చారిత్రక గుత్తికోట వద్ద ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, గుత్తి కోట పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎం పి అంబికా లక్ష్మీనారాయణ పాల్గొనడం జరిగింది.శతాబ్దాల చరిత్రకు, అనేక రాజవంశాల పాలనకు సాక్ష్యంగా నిలిచిన గుత్తికోట మన అనంతపురం జిల్లాకు గర్వకారణం. 101 బావులు, 14 ముఖద్వారాలు, సుమారు 16 కిలోమీటర్ల ప్రహరీ, 968 ఎకరాల విస్తీర్ణం, సముద్ర మట్టానికి సుమారు 680 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ అద్భుతమైన కోట మన గొప్ప చారిత్రక వారసత్వానికి ప్రతీక. ఈ సందర్భంగా పురాతన నాణేల ప్రదర్శన, నృత్యాలు, పాటలు, కర్రసాము, కరాటే తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అలాగే గుత్తికోట చరిత్రపై పుస్తకాన్ని ఆవిష్కరించడం ప్రత్యేకంగా ఆనందాన్ని కలిగించింది ఎం పి అంబికా తెలియజేశారు. గుత్తికోటకు మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవసరమైన నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నాను. గుత్తికోటపై పార్లమెంటులో ప్రస్తావించి, త్వరలోనే ఈ చారిత్రక కోటకు ప్రత్యేక పోస్టల్ స్టాంప్ విడుదలయ్యేలా ప్రభుత్వం తరఫున ప్రయత్నాలు కొనసాగిస్తున్నాను.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, గుత్తి కోట పరిరక్షణ సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు, మహిళలు, విద్యార్థులు పాఠశాలల చిన్నారులకు అభినందనలు తెలిపారు.

## ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండ..'



కోరుకొండ, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె)- ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. కోరుకొండ మండలం, గాదరాడ ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం కళ్యాణ మంటపంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు, శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు.ఒకే రోజు, ఒకే వేదికపై నియోజకవర్గానికి చెందిన 264 మంది లబ్ధిదారులకు రూ. 1,07,54,142 లు (కోటి ఏడు లక్షల యాభై నాలుగు వేల నూట నలభై రెండు రూపాయలు) విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా రాజానగరం మండలానికి చెందిన 115 మంది లబ్ధిదారులకు రూ. 40,08,573.లు విలువైన చెక్కులను ఎమ్మెల్యే బలరామకృష్ణ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ... వైద్య, ఆరోగ్య అత్యవసర పరిస్థితిల్లో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిధులను వేగంగా మంజూరు చేస్తోందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాల జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 250 ఎకరాల్లో నీటమునిగిన వరి పంటలు.. శాశ్వత పరిష్కారం కోరుతున్న రైతులు



**కాకినాడ జిల్లా,జగ్గంపేట, సెప్టెంబర్ 27 నేటి శుభోదయ: జగ్గంపేట పట్టణ పరిధిలోని దివానం రోడ్ సమీపంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సుమారు 250 ఎకరాల్లో వరి పంటలు నీటమునిగినట్లు రైతులు తెలిపారు. కోతకు సిద్ధంగా ఉన్న పంటలు నీటిలో చిక్కుకోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పంటలు దెబ్బతిన్నప్పటికీ సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి భరోసా కల్పించలేదని రైతులు ఆరోపించారు. ప్రతిసారి అధికారులు వచ్చి పరిస్థితిని పరిశీలించి ఫొటోలు తీసుకెళ్లడం తప్ప శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు కనిపించడం లేదని వారు పేర్కొన్నారు.ఈ ప్రాంతంలో ఎక్కువ మంది కౌలు రైతులేనని, పంట నష్టంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. రైతు భరోసా, సబ్సిడీలు, నష్టపరిహారం వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ఎక్కువగా భూయజమానులకే చేరుతున్నాయని, కౌలు రైతులకు తగిన రక్షణ లేకపోవడం బాధాకరమని వాపోయారు.దివానం రోడ్ వద్ద వంతెన నిర్మాణాన్ని పూర్తి చేసి, వర్షపు నీరు నిల్వ కాకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ**



**ఏర్పాటు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పంట నష్టాన్ని అంచనా వేసి తగిన నష్టపరిహారం అందించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరారు.**

## డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి, యువత డ్రగ్స్ కు పూర్తిగా దూరంగా ఉండాలి

**-ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ**

**-డ్రగ్స్ వద్దు బ్రో.. లైఫ్ ముద్దు బ్రో.. ప్రతి విద్యార్థి ఈ నినాదాన్ని జీవిత నినాదంగా మార్చుకోవాలి:ఎమ్మెల్యే వెనిగండ్ల రాముదవిద్యార్థులతో మమేకమవుతూ డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన శిక్షలను వివరించిన ఐజీ రవికృష్ణ**

**-డ్రగ్స్ సమాచారం తెలిస్తే వెంటనే 1972కు ఫోన్ చేయండి...ఒక యువకుడి భవిష్యత్తును కాపాడిన వారవుతారు:ఎమ్మెల్యే రాము**

**-రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ పై ఈగల్ బృందాల ప్రత్యేక నిఘా..అక్రమ రవాణాపై దాడులు, కఠిన చర్యలు:ఐజీ రవికృష్ణ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే పిల్లల భవిష్యత్తుకు భద్రత:ఎమ్మెల్యే రాము**




గుడివాడ సెప్టెంబర్ 27 నేటి శుభోదయ : డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ పిలుపునిచ్చారు. పిల్లల భవిష్యత్తును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.యాహు సంస్థ, వెనిగండ్ల ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గుడివాడ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో 'మన పిల్లలు మన బాధ్యత' పేరుతో డ్రగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము--సుఖద దంపతులు, ఈగల్ బృంద సభ్యులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న వందలాది మంది విద్యార్థులకు యాహు సంస్థ రూపొందించిన ప్రత్యేక టీషర్టులను ఉచితంగా అందించారు. డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై కలిగే తీవ్ర ప్రభావాలను ప్రముఖ వైద్యుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్ ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు వివరించారు.అనంతరం ఐజీ ఆకే రవికృష్ణ వేదిక నుంచి కిందకు దిగి విద్యార్థుల మధ్య నిలబడి వారితో నేరుగా మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలతో పాటు, మాదకద్రవ్యాలను రవాణా చేయడం, విక్రయించడం వంటి చర్యలకు చట్టపరంగా ఎదురయ్యే శిక్షలను వివరించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న తాను ఐపీఎస్ స్థాయికి చేరుకున్నానని, విద్యార్థులు కూడా చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి ముందుకు సాగాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే ప్రలోభాలకు లొంగకుండా సరైన మార్గాన్ని ఎంచుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటేనే భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకోగలరని అన్నారు.అవగాహన లేక మాదకద్రవ్యాల రవాణా లేదా ఇతర కార్యకలాపాల్లో చిక్కుకుని ఎంతోమంది విద్యావంతులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకున్నారని చెప్పారు. చిన్నపాటి అవగాహన, ఒక సరైన నిర్ణయం జీవిత గమనాన్నే మార్చగలదని పేర్కొన్నారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగానికి ప్రోత్సహించినప్పుడు ఒక్కసారి 'నో' చెప్పడం ద్వారా తమ జీవితాన్ని తామే కాపాడుకున్నట్లవుతుందని ఐజీ అన్నారు. తాము ఈ కార్యక్రమానికి రావడానికి ప్రధాన ఉద్దేశం విద్యార్థులను భయపెట్టడం కాదని, డ్రగ్స్ వల్ల ఎదురయ్యే ప్రమాదాలపై అవగాహన కల్పించి వారి భవిష్యత్తును కాపాడటమేనని స్పష్టం చేశారు.ఈరోజు తెలుసుకున్న విషయాలను విద్యార్థులు తమకే పరిమితం చేయకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటి విద్యార్థులకు కూడా తెలియజేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈగల్ బృందాలు, పోలీసులు డ్రగ్స్ విక్రయాలు, వినియోగం, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారని ఐజీ తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అనేక ప్రాంతాల్లో దాడులు నిర్వహిస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఎమ్మెల్యే వెనిగండ్ల రాము 'ఐ లవ్ గుడివాడ' అంటూ విద్యార్థుల్లో ఉత్సాహం నింపుతూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతి విద్యార్థి 'డ్రగ్స్ వద్దు బ్రో.. లైఫ్ ముద్దు బ్రో' అనే నినాదాన్ని తన జీవిత నినాదంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐజీ రవికృష్ణ, ఈగల్ బృంద సభ్యులు విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలు, వాటికి దూరంగా ఉండాల్సిన అవసరాన్ని ఎంతో సులభంగా వివరించారని ఎమ్మెల్యే రాము అన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు యువతకు సరైన దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు.డ్రగ్స్ విషయంలో 'ఒక్కసారి చూద్దాం.. ఒక్కసారి ప్రయత్నిద్దాం' అనే ఆలోచన కూడా ప్రమాదకరమేనని అన్నారు. ఒక్కసారి డ్రగ్స్‌కు అలవాటు పడితే ఆరోగ్యం, చదువు, కుటుంబం, భవిష్యత్తు అన్నింటిపైనా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని విద్యార్థులను హెచ్చరించారు. డ్రగ్స్ బారినపడి జీవితాలను కోల్పోయిన యువత పరిస్థితులను చూస్తే మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టం ఎంత తీవ్రమైనదో అర్థమవుతుందని చెప్పారు. అందుకే విద్యార్థులు తమ స్నేహితుల్లో ఎవరైనా డ్రగ్స్ వైపు వెళ్తున్నట్లు గుర్తిస్తే వారిని దూరం చేయడం కాకుండా, సరైన మార్గంలోకి తీసుకురావడానికి ప్రయత్నించాలని సూచించారు.డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే 1972కు సమాచారం అందించాలని ఎమ్మెల్యే రాము సూచించారు. సమాచారం అందించడం వల్ల ఒక వ్యక్తిని శిక్షించడమే కాకుండా, ఒక యువకుడి భవిష్యత్తును కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు.పిల్లల భవిష్యత్తును కాపాడటానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. యువతను డ్రగ్స్ రహిత సమాజం వైపు నడిపించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఈగల్ బృంద సభ్యులు విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండటంతో పాటు, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటి విద్యార్థులను కూడా మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు,ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ,డీఎస్పీ పాల శ్రీనివాస్, యాహు సమస్త సభ్యులు సతీష్ కార్తీ, వినయ్ ప్రకాష్, ప్రీతమ్ సింగ్, ఆనంద్ కుమార్, ప్రభు కాంత్, రామకృష్ణ, ఈగల్ టీం సభ్యులు, వెనిగండ్ల ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, పలురు పట్టణ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**ఈనెల 28వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ**

**సోమవారం ఉదయం 10 గంటల నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..**

**-రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



అనంతపురం, సెప్టెంబర్ 27 నేటి శుభోదయ: మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.ఈనెల 28వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :ఈనెల 28వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 10:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 10:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 10:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.

# కుక్క కాటును నిర్లక్ష్యం చేయొద్దు
## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గణేశ్వర్



మెదక్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ ::: సెప్టెంబర్ 28 న ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని రేబిస్ వ్యాధి పట్ల అవగాహన కల్పించడానికి, దాని నిర్మూలనకు ప్రపంచ ఆరోగ్య సంస్థ, గ్లోబల్ అలయన్స్ ఫర్ రాబిస్ కంట్రోల్ సంస్థ, ప్రపంచ జంతు ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ, యూ.ఎస్. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ మొదలైన అంతర్జాతీయ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 28 నాడు ప్రపంచ రేబిస్ దినోత్సవంను మొదటి రేబిస్ వ్యాక్సిన్‌ను కనుగొన్న ప్రముఖ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ మరణించిన రోజుకు గుర్తుగా జరుపుతున్నారు.చాలా మందికి కుక్కల్ని, పిల్లుల్ని పెంచడం చాలా ఇష్టం కావచ్చు కానీ కుక్క, పిల్లి కరిచినా, గోకినా, (గాయంపై) నాకినా ప్రాణాంతకమే. కుక్కల్ని, పిల్లుల్ని పెంచేవాళ్ళు నిరంతరం జాగ్రత్తగా వుండాలి. కుక్కల్ని, పిల్లుల్ని సొంత పిల్లల లెక్క ముద్దాడడం, మూతిలో మూతి పెట్టడం చాలా ప్రమాదకరం. వ్యాధుల్ని కొనితెచ్చుకోవడమే అని ప్రపంచ ఆరోగ్య సంస్థతో పాటు ఇతర చాలా సంస్థలు తెలుపుతున్నాయి. రేబిస్ ఒక ప్రమాదకరమైన వైరస్ వ్యాధి. ఇది నరాల వ్యవస్థపై దాడి చేస్తుంది. ఒకసారి లక్షణాలు కనిపిస్తే దాదాపు ప్రాణాంతకం. కుక్కలు, గబ్బిలాలు లేదా ఇతర జంతువులు కరవడం లేదా గోకడం ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుంది. కొన్ని వారాల నుంచి నెలల వరకు ఈ వైరస్ శరీరంలో నిద్రాణంగా ఉంటుంది. కాటు వేసిన చోట దురద, నొప్పి ఉన్నట్లయితే, జ్వరం, ఫ్లూ, అలసట, తలనొప్పి, ఒళ్లు నొప్పులు లాంటి లక్షణం వుంటే, అధికంగా లాలాజలం, మింగడంలో ఇబ్బందులు వుంటే, హైడ్రోఫోబియా (నీటి భయం) నీటిని చూసినా, దాని గురించి ఆలోచించినా భయపడుతుంటే, గందరగోళం, ఆందోళనగా వుంటే, కండరాల నొప్పులు, పక్షవాతంలాగా వుంటే రేబిస్ సోకినట్టే. అప్పుడు చికిత్సచేసినా కష్టమే. కాబట్టి కుక్క కరిచిన వెంటనే చికిత్స అవసరం.రేబిస్ లక్షణాలు కనిపించడానికి ముందు చికిత్స తీసుకుంటే దానిని వంద శాతం నివారించవచ్చు. ఒక జంతువు కాటు లేదా గీతలు పడినప్పుడు వెంటనే గాయాన్ని శుభ్రం చేసి, వైద్య నిపుణుడిని సంప్రదించాలి. సరైన సమయంలో వ్యాక్సిన్ తీసుకుంటే పూర్తి రక్షణ లభిస్తుంది. కాబట్టి కుక్క, ఇతర జంతువుల కాట్లను నిర్లక్ష్యం చేయరాదని, తక్షణం వైద్యం చేయించుకో వాలని డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ గణేశ్వర్ తెలిపారు. జంతువు కరిచిన వెంటనే గాయాన్ని సబ్బుతో కనీసం 15 నిమిషాల పాటు కడగాలన్నారు. సొంత వైద్యం చేయరాదని, ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలి. ఆలస్యం చేస్తే ప్రాణాలకు ప్రమాదం. పెంపుడు జంతువులకు సకాలంలో రేబిస్ టీకాలు వేయించాలన్నారు. వీధి కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా చిన్నారులను కుక్కలు, పిల్లులు, జంతువులకు దూరంగా ఉంచేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. సరైన సమయంలో వైద్యం అందితే రేబిస్ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని, జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో వున్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గణేశ్వర్ తెలిపారు.

# స్వర్గీయ వంగవీటి రంగా
## విగ్రహం తొలగింపుపై కోరుకొండలో నిరసన జ్వాలలు

**వైఎస్సార్‌సీపీ జిల్లా రైతు విభాగ అధ్యక్షులు మండపాక శ్రీను ఆధ్వర్యంలో ఆందోళనలు..**



కోరుకొండ, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ఉండ్రాజవరంలో దివంగత నాయకుడు వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని పోలీసులు తొలగించడం, దాని కోసం నిర్మించిన దిమ్మను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ రాజనగరం నియోజకవర్గంలోని కోరుకొండ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మండపాక శ్రీను ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వంగవీటి రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నిరసనకారులు మాట్లాడుతూ ఉండ్రాజవరం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద కాపు యువత వంగవీటి రంగా విగ్రహాన్ని ప్రతిష్టించడానికి ఏర్పాట్లు చేశారని తెలిపారు. అయితే, అధికారులు, పోలీసుల నుండి సరైన అనుమతులు లేవనే నెపంతో రంగా విగ్రహాన్ని పోలీసులు అక్కడి నుండి తొలగించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం స్థానిక యువత మరో విగ్రహాన్ని తెచ్చి అక్కడ ప్రతిష్టించేందుకు ప్రయత్నించగా, పోలీసులు ఆ విగ్రహాన్ని కూడా స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారని మండిపడ్డారు. అంతేకాకుండా, విగ్రహం కోసం నిర్మించిన దిమ్మను సైతం పొక్లెయినర్‌తో ధ్వంసం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగా కుమార్తె ఆశాకిరణ్ ఈ ఘటనను తీవ్రంగా నిరసిస్తూ తమ తండ్రి విగ్రహాన్ని వెంటనే తమకు అప్పగించాలని పోలీసులను గట్టిగా నిలదీశారని, ఈ క్రమంలో ఆశాకిరణ్, రంగా అభిమానులు మరియు పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రంగా కుమార్తెని ఇబ్బంది పెట్టారని మండపాక శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండపాక మురళి, ప్రసాద్, రాయపాటి హరీష్, తాళ్లూరి గణేష్, కుర్ల రాజు, సోడసాని స్వామి, రాయపాటి వెంకటేశు, పవన్ కుమార్, సీతా సతీష్, తాళ్లూరి వీరబాబు, నాగులపల్లి త్రిమూర్తులు, తాళ్లూరు వెంకటేశ్వర్లు, మంగరాజు సుబ్రహ్మణ్యం, మంగరాజు నాగ జయ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో కూటమి విజయఢంకా మోగించేందుకు సిద్ధమైన శ్రేణులు

**- 30 వేల అభివృద్ధి పుస్తకాలతో ప్రచారానికి సిద్ధమైన జ్యోతుల నెహ్రూ సైన్యం**

**స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలి**

**నియోజకవర్గ విస్తృత సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**



కాకినాడ జిల్లా జగ్గంపేట, సెప్టెంబర్ 27 నేటి శుభోదయ:జగ్గంపేట లో స్థానిక సంస్థల సమరానికి జగ్గంపేట కూటమి శ్రేణులు స్థానిక సమరానికి సిద్ధమయ్యాయి. రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి ఆత్మీయ సమ్మేళనం హోరెత్తింది. జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా జరిగిన ఈ భేటీలో నాయకులు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం ఉరకలెత్తింది.

**కూటమి జెండా ఎగరాల్సిందే - త్యాగానికి సిద్ధం కావాలి:**

ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, అదే ఊపుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ మూడు పార్టీలు కలిసి ఉమ్మడి అభ్యర్థులతో బరిలోకి దిగుతాయని, పార్టీ కోసం, కూటమి విజయం కోసం కొంతమంది టికెట్లు త్యాగం చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా గెలుపు గుర్రాలకే టికెట్లు ఇచ్చి విజయఢంకా మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**30 వేల పుస్తకాలతో ప్రజల్లోకి:**

జగ్గంపేట నియోజకవర్గంలో గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రూపొందించిన ప్రత్యేక అభివృద్ధి పుస్తకాలతో ఈ నెల 30 వ తేదీ నుంచి కార్యకర్తలు ప్రచారానికి సిద్ధమయ్యారు. ఇందుకోసం ఏకంగా 30 వేల పుస్తకాలను ముద్రించామని, ప్రతి క్లస్టర్ ఇంచార్జి గ్రామాల ముఖ్య నాయకులతో కలిసి ప్రభుత్వం చేసిన మేలును వివరించాలని ఆదేశించారు.

**ప్రతి మండలానికి ప్రత్యేక కమిటీ:**

పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, సమర్థులైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ప్రతి మండలానికి నలుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీలు వేస్తున్నట్లు వెల్లడించారు. జగ్గంపేటకు అడపా భరత్, కిర్లంపూడికి కందుల చిట్టిబాబు, గోకవరానికి ఎస్వీఎస్ అప్పలరాజు, గండేపల్లికి మారిశెట్టి భద్రం నాయకత్వం వహించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి రథం మరింత వేగంగా ముందుకు సాగాలంటే స్థానిక సంస్థల్లో కూటమి జెండా ఎగరాల్సిందేనని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ, ఆలయ అభివృద్ధి కమిటీచైర్మన్లు, 4 మండలాల టిడిపి అధ్యక్షులు, 12 మంది క్లస్టర్ ఇంచార్జిలు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వివిధ ప్రాజెక్టుల చైర్మన్లు, సొసైటీ అధ్యక్షులు, మాజీఎంపీపీలు, జడ్పిటిసిలు, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతు-కూలీ సంక్షేమమే సమాజ ప్రగతి

**- జాతీయ ఉపాధ్యక్షులు జె.వి చలపతిరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు**

**- శ్రమకు తగ్గ గౌరవం ఇవ్వాలి**

**- ఖమ్మం వేదికగా ఏఐకెఎంఎస్ 4వ జాతీయ మహాసభలు**

**- 28న భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ**




ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :::నేలను నమ్ముకుని పంట పండించే రైతు చేతుల్లోనే దేశ ఆహార భద్రత ఉందని, చెమట చిందించి సమాజ నిర్మాణానికి బాటలు వేసే కూలీ శ్రమలోనే దేశ అభివృద్ధి దాగి ఉందని చాటిచెప్పేలా అఖిల భారత రైతు--కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) 4వ అఖిల భారత మహాసభలకు ఖమ్మం నగరం వేదిక కానుందని జాతీయ ఉపాధ్యక్షులు జె.వి చలపతిరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు లు అన్నారు. ఖమ్మం నగరంలో టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో అఖిల భారత రైతు--కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) 4వ అఖిల భారత మహాసభలకు సర్వం సిద్ధమైన సందర్భంగా ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ నెల సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న ఈ మహాసభలకు సర్వం సిద్ధమైంది. 'వ్యవసాయాన్ని కాపాడండి -- రైతాంగాన్ని రక్షించండి' అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ మహాసభలు రైతు, వ్యవసాయ కార్మికుడు, కూలీ ఎదుర్కొంటున్న సమస్యలపై సమాజంలో చైతన్యం తీసుకురావడంతో పాటు, శ్రమకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యతను నేటి తరానికి గుర్తుచేయనున్నాయి. ముఖ్యంగా యువత సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగేందుకు ఈ మహాసభలు ఒక సందేశ వేదికగా నిలవనున్నాయి. 28న భారీ ప్రజా ప్రదర్శన మహాసభల్లో భాగంగా సెప్టెంబర్ 28న మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుంచి భారీ ప్రజా ప్రదర్శన ప్రారంభమై యస్ఆర్ అండ్ బిజియస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వరకు కొనసాగనుంది. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కాలేజీ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ బహిరంగ సభకు ఏఐకెఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య అధ్యక్షత వహించనున్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆశిష్ మిట్టల్, జాతీయ ఉపాధ్యక్షులు నిర్భయ్ సింగ్, జె.వి. చలపతిరావు, జాతీయ కార్యదర్శి బాలచందర్ షడంగీతో పాటు పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, బీహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాలకు చెందిన నాయకులు ప్రసంగించనున్నారు.వ్యవసాయం కేవలం ఒక వృత్తి కాదని, కోట్లాది ప్రజల జీవితాలకు అన్నం పెట్టే జీవనాధారమని మహాసభలు చాటి చెప్పనున్నాయి. రైతు పొలంలో పండించే ప్రతి గింజ వెనుక అతని శ్రమ, ఆశ, కుటుంబ భవిష్యత్తు దాగి ఉంటుంది. అదే విధంగా కూలీ చెమట చుక్కల్లో పట్టణాల నిర్మాణం, గ్రామాల అభివృద్ధి, సమాజ పురోగతి కనిపిస్తాయి. అందుకే రైతు, వ్యవసాయ కార్మికుడు, కూలీ సమస్యలను కేవలం ఒక వర్గానికి సంబంధించిన సమస్యలుగా కాకుండా సమాజం మొత్తం బాధ్యతగా చూడాల్సిన అవసరాన్ని ఈ మహాసభలు ముందుకు తీసుకురానున్నాయి. 29న జెండా ఆవిష్కరణ.. కీలక అంశాలపై చర్చ సెప్టెంబర్ 29న ఉదయం 9 గంటలకు జాతీయ అధ్యక్షుడి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరుగుతుంది. అనంతరం ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ గోపినాథ్ ఆహ్వానం, ప్రొఫెసర్ మనోరంజన్ మహంతి ప్రారంభోపన్యాసంతో మహాసభలు ప్రారంభమవుతాయి. సౌహార్ద ప్రతినిధుల సందేశాలు, జాతీయ కమిటీ పిలుపు, ఉద్యమ నిర్మాణంపై సమీక్ష, వివిధ తీర్మానాలు, భవిష్యత్ కర్తవ్యాలపై విస్తృతంగా చర్చించనున్నారు. అలాగే నూతన జాతీయ కార్యనిర్వాహక కమిటీని ఎన్నుకోనున్నారు. నేటి యువత సాంకేతికత, విద్య, ఉద్యోగాల వైపు వేగంగా అడుగులు వేస్తున్న తరుణంలో సమాజానికి అన్నం పెట్టే రైతు, సమాజ నిర్మాణంలో భాగస్వాములైన కూలీల జీవనాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. మన అభివృద్ధి వెనుక ఎవరి శ్రమ ఉందో గుర్తించడం, శ్రమించే మనిషిని గౌరవించడం, సమాజంలోని బలహీన వర్గాల పట్ల మానవీయతతో స్పందించడం ప్రతి యువకుడి సామాజిక బాధ్యతగా మారాల్సిన అవసరాన్ని ఈ మహాసభలు గుర్తుచేస్తున్నాయి. రైతు పొలంలో మొలిచే పంటలా, కూలీ చెమటతో ఎదిగే సమాజంలా, మనుషుల మధ్య పరస్పర గౌరవం, సహకారం, మానవత్వం పెరిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందనే సందేశాన్ని ఈ మహాసభలు ప్రజల్లోకి తీసుకెళ్లనున్నాయి. ప్రజా ప్రదర్శన, సభలకు మీడియా సహకారం కోరిన ఏఐకెఎంఎస్ సెప్టెంబర్ 28న నిర్వహించనున్న ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కవర్ చేసి ప్రజలకు సమాచారం అందించాలని ఏఐకెఎంఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర అధ్యక్షులు యం. భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు ఐలయ్య, మండల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆప్యాయ పలకరింపులు

**- సామాన్యుడిలా బల్లపై కూర్చొని టీ తాగిన డిప్యూటీ సీఎం! - ముదిగొండ టీ స్టాల్ వద్ద డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముచ్చట్లు**



ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ ::: అధికార గర్వం లేని ఆత్మీయత, ప్రజా నాయకుడికి ఉండాల్సిన నిజమైన నిరాడంబరత ముదిగొండ మండల కేంద్రంలో శనివారం ఆవిష్కృతమైంది. మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన హోదాను పక్కనబెట్టి, అత్యంత సాధారణ మానవుడిలా ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజల మధ్యన గడిపారు.ముదిగొండ సెంటర్‌లోని 'నీల్ కమల్ టీ స్టాల్' వద్ద కాన్వాయ్‌ను ఆపిన డిప్యూటీ సీఎం, అక్కడ ఉన్న బల్లపై కూర్చొని ప్రశాంతంగా టీ తాగారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్వయంగా తమ ముందుకు వచ్చి సామాన్యుడిలా టీ తాగుతుండడం చూసి స్థానికులు, ప్రయాణికులు ఆశ్చర్యానందాలకు లోనయ్యారు. ఆయనను చూసేందుకు, మాట్లాడేందుకు జనం పోటీ పడగా, యువత ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో పలకరిస్తూ భట్టి విక్రమార్క అందరి మనస్సులను గెలుచుకున్నారు.

**ప్రజా సంక్షేమంపై ప్రత్యక్ష ఆరా**

టీ స్టాల్ పరిసరాల్లో ఉన్న మహిళలను ఆప్యాయంగా పలకరించిన డిప్యూటీ సీఎం, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారి బానోతు రాంజీ, కూరగాయల వ్యాపారి నరసమ్మలను పలకరించి, ముదిగొండలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులపై అభిప్రాయం అడిగారు. "సార్, మునుపటి కంటే ఇప్పుడు రోడ్డు వెడల్పు కావడం మాకు ఎంతో ఆనందంగా ఉంది" అని నరసమ్మ సంతోషం వ్యక్తం చేశారు. కాగా, విస్తరణలో ఇండ్లు కోల్పోయామని కొందరు ఆయన దృష్టికి తేగా, "ఎవరూ ఆందోళన చెందవద్దు, ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరపున ఇండ్లు ఇస్తాం" అని భరోసా ఇచ్చారు.రోడ్డు పక్కన చెప్పులు కుట్టుకునే పల్లె నాగభూషణంను డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా పలకరించి కులవృత్తి, కుటుంబ పోషణ గురించి అడిగారు. దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నానని, ఆర్థిక సహకారం అందిస్తే చిన్న డబ్బా ఏర్పాటు చేసుకుంటానని నాగభూషణం కోరగా... ఆయన కుమారుడు పల్లె సురేష్ పేరిట 'రాజీవ్ యువ వికాసం' కింద రూ. లక్ష వరకు రుణ సహాయం అందిస్తామని మాట ఇచ్చారు. వెంకటాపురం గ్రామానికి చెందిన ఎండ్రోటి యశోద అనే నిరుపేద మహిళ ఇద్దరు ఆడపిల్లలతో అద్దె ఇంట్లో పడుతున్న కష్టాలను వివరించగా, తక్షణమే స్పందించిన డిప్యూటీ సీఎం, రాబోయే 'ఇందిరమ్మ ఇండ్ల' జాబితాలో ఆమెకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేయాలని అక్కడే ఉన్న సర్పంచ్‌ను ఆదేశించారు.

**అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ**

అనంతరం ముదిగొండలో రూపుదిద్దుకుంటున్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, మిగిలిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దానితో పాటు పట్టణంలో శరవేగంగా జరుగుతున్న రోడ్డు వెడల్పు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ఒకే రోజు నియోజకవర్గ అభివృద్ధి పనులను సమీక్షిస్తూనే, మరోవైపు సామాన్య ప్రజల కష్టాలను ఆలకించి అక్కడికక్కడే పరిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీరుపై ముదిగొండ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## జేపీసీ మున్నూరు కాపు నగర కమిటీకి జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత

**- మున్నూరు కాపు సంక్షేమ అభివృద్దే ప్రధాన లక్ష్యం**

**ముఖ్య నేతల సమావేశంలో జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్**



ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా మున్నూరు కాపు జేఏసీ సమావేశం శ్రీ హర్ష హోటల్ గాంధీచౌక్ నందు సుమారుగా 200 మంది ముఖ్య నేతలతో జరిగినది . ఈ కార్యక్రమంలో ఇటీవల నియమించబడిన జేఏసీ మున్నూరు కాపు నగర కమిటీని జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ చేతుల మీదుగా సత్కరించి , నియామక పత్రాలను అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బచ్చుమధు , జేఏసీ కన్వీనర్ మదూరి సైదారావు , ఖమ్మంజిల్లా జేఏసీ అధ్యక్షులు యర్రా అప్పారావు , ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజా , జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మాటేటి రవి , నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ , కార్యదర్శి బండి నవీన్ , నగర యువజన విభాగం అధ్యక్షులు గోలెపు గణేష్ , కార్యదర్శి వేల్పుల రామకృష్ణ తదితర మున్నూరు కాపు నాయకులు , కుల బాంధవులు పాల్గొన్నారు . జిల్లాల మున్నూరు కాపు కుటుంబాల సంక్షేమ కోసం అహర్నిశలు కృషి చేసిన కుల సంఘ నాయకులను గుర్తు చేసుకున్నారు . ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు .

## మొహమ్మద్ అలీ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన టీడీపీ నాయకులు కాకొల్లు రవికుమార్



విజయవాడ, సెప్టెంబర్ 27 (నేటి శుభోదయ):-విజయవాడ నున్న సీఐ మొహమ్మద్ అలీ మృతి పట్ల టీడీపీ 64వ డివిజన్ అధ్యక్షులు కాకొల్లు రవికుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం మొహమ్మద్ అలీ పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మొహమ్మద్ అలీ మృతి వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని రవికుమార్ పేర్కొన్నారు.

## ఇళ్ల పట్టాలు మంజూరైన కొండ ప్రాంత ప్రజలతో కలిసి వారి ఆనందాన్ని పంచుకున్న బుద్ధా వెంకన్న



విజయవాడ, సెప్టెంబర్ 27 (నేటి శుభోదయ):-46వ డివిజన్ మసీద్ స్ట్రీట్, అల్లీ నగర్ కొండ ప్రాంతంలో ఇళ్ల పట్టాలు మంజూరైన లబ్ధిదారులను పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ బుద్ధా వెంకన్న కొండ ప్రాంతానికి వెళ్లి కలుసుకున్నారు.ఈ సందర్భంగా పట్టాలు మంజూరు కావడం పట్ల స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా కొండ ప్రాంతంలో నివసిస్తూ ఎదుర్కొంటున్న సమస్యలకు ఇళ్ల పట్టాల మంజూరుతో పరిష్కారం లభించినట్లయిందని తెలిపారు. తమ సొంత ఇంటి స్థలానికి హక్కు కల్పించడం పట్ల కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు కొండ ప్రాంతం కు వెళ్లిన వెంకన్న స్థానికులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టాలు మంజూరైన కుటుంబాలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి స్థలం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో భరోసా నింపుతున్నాయని బుద్ధా వెంకన్న అన్నారు. ఎన్నో ఏళ్లుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్న కొండ ప్రాంత ప్రజల కల నెరవేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు."ప్రజల సంతోషమే ప్రభుత్వానికి ప్రాధాన్యత. ప్రజలకు మేలు జరిగే ప్రతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాను" అని వెంకన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం కొండ, పోతిని,డి లోకేష్, ధనల శ్రీనివాసరావు, బేవర జోగేశ్వరరావు, వడ్డాది రమణ, అమరా మురళి, నాఖ సాదిక్, నాఖ హర్షద్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్: మంత్రి సవిత

**85 మంది లబ్ధిదారులకు రూ.95 లక్షల విలువైన చెక్కుల పంపిణీ**



అనంత పురం సెప్టెంబర్ 27 నేటి శుభోదయ: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నిరుపేదలకు అండగా నిలుస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత అన్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 85 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.95 లక్షల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను మంత్రి సవిత పెనుకొండ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. వైద్య చికిత్సలు, ఇతర అత్యవసర అవసరాల కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఆర్థిక సాయం లబ్ధిదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు పెనుకొండ నియోజకవర్గంలో 1,391 మంది లబ్ధిదారులకు రూ.15.09 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశామని మంత్రి సవిత తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కొమరం స్వరాజేశ్వరమ్మ ఆశయాలు కొనసాగిద్దాం

**: మాజీ ఎంపీ మిడియం బాబురావు**



భద్రాచలం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ ::: సిపిఎం సీనియర్ నాయకురాలు కొమరం స్వరాజేశ్వరమ్మ ఆశయాలు కొనసాగిద్దామని మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు పిలుపునిచ్చారు. ఆదివారం దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు కొమరం స్వరాజేశ్వరమ్మ చిత్రపటానికి మిడియం బాబురావు, సీనియర్ నాయకురాలు భక్తుల హైమావతి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభ లో సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ ఎంపీ మిడియం బాబురావు మాట్లాడుతూ సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు తొలితరం మహిళా ఉద్యమ నేత కొమరం స్వరాజేశ్వరమ్మ స్ఫూర్తితో భవిష్యత్తులో ఉద్యమించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు స్వరాజేశ్వరమ్మ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి అనేక ఉద్యమాల పోరాటాల్లో ముందుండి పోరాటం చేసిన నాయకురాలని నేటి తరానికి ఆదర్శ నేతగా మంచి పేరు ప్రతిష్టలు భద్రాచలం నియోజవర్గ స్థాయిలో ఉద్యమ పోరాటాల్లో ముందుండి పనిచేశారని గుర్తు చేశారు ముఖ్యంగా వాజేడు నుండి మొదలుకొని భద్రాచలం వరకు వ్యవసాయ కూలి రేట్లు పెంచడం కోసం అదే విధంగా ఆ ప్రాంతంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టే విధంగా ఐక్య పోరాటాలు చేయడంలో ముందుండి నడిపిన నాయకురాలని సిపిఎం పార్టీకి ఓ కార్యకర్తగా చేరి అంచలంచెలుగా మహిళా సంఘం ఉద్యమాల్లో ఉమ్మడి రాష్ట్రస్థాయి సభ్యురాలుగా పనిచేశారని మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిన ఎదిరించి నిలబడే వారని గుర్తు చేశారు ఆమెను నడిపించడంలో తన భర్త కొమరం నాగయ్య ప్రధాన పాత్ర పోషించారని వృత్తిరీత్యా ఉపాదాయుడు అయినప్పటికీ స్వరాజేశ్వరమ్మ కి మార్క్ లిస్ట్ సాహిత్యం అందించి చదివించడం ప్రజల మీద ఏజెన్సీ ప్రాంతాల్లో పట్టు ఏ విధంగా సాధించాలని నేర్పారని గుర్తు చేశారు అదేవిధంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ స్వరాజేశ్వరమ్మ స్ఫూర్తితో గ్రామ గ్రామాన ఆమె భద్రాచలం నియోజకవర్గం ఏ విధంగా అయితే సిపిఎం ఎర్రజెండా పట్టుకుని ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా పోరాటం చేసిందో ఈనాటి యువతీ యువకులందరూ పెద్ద ఎత్తున ఉద్యమాలలో పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ముఖ్యంగా ఆమె నమ్మిన ఎర్రజెండా సిద్ధాంతం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలో త్రాగునీరు సాగునీరు విద్య వైద్యం కోసం అనలేని పోరాటం చేసిన వీర వనితని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో తునికాకు కట్ట రేటు పెంచే విషయంలో కలేదార్ల కమిషన్ కళ్ళల్లో పని చేసే పనులు రేట్లు పెంచే విషయంలో కూడా తమ నాయకత్వం వహించేదని గుర్తు చేశారు అందుకని ఆమె నమ్మిన సిద్ధాంతానికి ప్రాధాన్యత ఇచ్చి పనిచేసిన గొప్ప నాయకురాలని కొనియాడారు గిరిజన హక్కులు చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని ఉద్యమాలు చేశారు అని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకురాలు బత్తుల హైమావతి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో మహిళా హక్కులు సమస్యలను పై తొలి కమ్యూనిస్టు మహిళ నేతగా కొమరం స్వరాజేశ్వరమ్మ మేమందరం కలిసి వాజేడు నుంచి భద్రాచలం వరకు అనేక పోరాటాల్లో పాల్గొని ప్రసంగించారు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పి సోమయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం మే లక్ష్యంగా పనిచేసేవాలము సిద్ధాంతం కోసం రాజీవ్ రాజీలేని చేసిన గొప్ప నాయకురాలు అని గుర్తు చేశారు అంతే కాదు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో ముర్రళ ఎర్రయ్య రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు ఒక ఆదివాసి మహిళా నేతగా ఆయనతో భద్రాచలం ఎనిమిది మండలాలలో చింతూరు నుండి మొదలుకొని ఇటు వాజేడు వరకు ఏ గ్రామంలో ఏ సమస్యలున్నాయో అధ్యాయం చేసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లి ఆ సమస్యలను అసెంబ్లీ దాకా పంపించే విషయంలో మంచి పాత్ర పోషించా రని ఆమె గుర్తు చేశారు నేటి యువత ఆమె స్ఫూర్తితో ఆమె అడుగుజాడల్లో పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్, సిపిఎం సీనియర్ నాయకులు చింతూరి వెంకటరావు, అన్నవరపు సత్యనారాయణ, ఎంబి నర్సారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్, కొమరం పణేశ్వరమ్మ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, బండారు శరత్ బాబు,సరియం కోటేశ్వరరావు, యలమంచి శ్రీనుబాబు, కొమరం చంటి, కొడాలి లోకేష్, సోయం వీర్రాజు, మహమ్మద్ బేగ్, సర్పంచ్ సరియం రాజమ్మ, కాక కృష్ణ, సున్నం నరసింహ చారి, కూరం వీరభద్రం, సోయం నాగమణి, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, కుమారుడు టీచర్ కొమరం శ్రీనివాస్ రావు, పెద్ద కూతురు అలివేలి, మాజీ సర్పంచ్ సిహెచ్ మిత్ర, హరిబాబు, కనకారావు, రంగయ్య, వీరస్వామి పాల్గొన్నారు

## నున్న సీఐ అహ్మద్ అలీ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికరం

**వేముల శ్రీనివాస్**



విజయవాడ, సెప్టెంబర్ 27 (నేటి శుభోదయ):-అలంకార్ ధర్నా చౌక్ వద్ద విధి నిర్వహణలో నిమగ్నమై ఉన్న నున్న సీఐ అహ్మద్ అలీ అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మరణించిన వార్త తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు గురిచేసిందని ఎన్.ఎస్.యు.ఐ. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ వేముల శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అహ్మద్ అలీ లాంటి నిబద్ధత, దయార్ద్ర హృదయం కలిగిన ఒక మంచి అధికారిని, పోలీసు శాఖ కోల్పోవడం పూడ్చలేని లోటనీ,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు, తన ప్రగాఢ సానుభూతిని శ్రీనివాస్ తెలియజేసారు.

## ఎమ్మెల్యే 'బత్తుల' దంపతులకకు కృతజ్ఞతలు తెలిపిన సి.ఎం.ఆర్.ఎఫ్. లబ్ధిదారులు..!

**- కనుపూరు గ్రామంలో ఐదుగురికి అందిన సీ.ఎం.ఆర్.ఆఫ్. చెక్కులు..!**



కోరుకొండ, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ఒకే రోజు, ఒకే వేదికపై రాజానగగం నియోజకవర్గానికి చెందిన 264 మంది లబ్ధిదారులకు రూ. 1,07,54,142 లు (కోటి ఏడు లక్షల యాభై నాలుగు వేల నూట నలభై రెండు రూపాయలు) విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక బత్తుల ఎమ్మెల్యే బలరామకృష్ణ, శ్రీమతి వెంకటలక్ష్మి దంపతులు చేతుల మీద ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. కాగా కోరుకొండ మండలం కనుపూరు గ్రామంలో ఐదుగురు లబ్ధిదారులకు చెక్కులు అందడం జరిగిందని జనసేన పార్టీ సీనియర్ నాయకులు కర్రీ దొరబాబు తెలియజేశారు. లబ్ధిదారుల వివరాలు.. ఇల్లపు. కొండలరావు -27,100 లు, కడియం. శ్రీరామ దుర్గ -28,939 లు,. తాంబబత్తుల. సుబ్బలక్ష్మి -62,835 లు,కేతా వసంతకుమార్ - 39,800 లు, ఇమ్మంది. ఖనాగేశ్వరరావు - 15,900 లు, చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంతో ఆపదలో ఉన్న తమకు ప్రభుత్వం నుండి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులకు, కూటమి ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కనుపూరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు కర్రి దొరబాబు, ముక్క. రాంబాబు, మారిశెట్టి త్రిమూర్తులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## యువతలో నూతనోత్సాహానికి క్రీడా పోటీలు

**- మండవ రవి**



మాచర్ల :ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 27; నేటి శుభోదయ మాచర్ల: యువతలో నూతనోత్సాహాన్ని పెంపొందించడంతో పాటు స్థానికంగా ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా మండవ ప్రీమియర్ (మీఘెష్ట్రవతీశ్రీఖ ఱాతీవఎఱవతీ ఉాఘుస్త్రబవ) క్రికెట్ లీగ్‌కు శ్రీకారం చుట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ లీగ్ మంచి వేదికగా నిలుస్తుందని మండవ రవి పేర్కొన్నారు.క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే స్ఫూర్తి పెంపొందుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నప్పటికీ సరైన అవకాశాలు లేక తమ ప్రతిభను చాటుకోలేకపోతున్నారని, అలాంటి వారికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ప్రీమియర్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.క్రికెట్‌పై ఆసక్తి ఉన్న యువత పెద్ద సంఖ్యలో పాల్గొని లీగ్‌ను విజయవంతం చేయాలని కోరారు. క్రీడల్లో రాణించడం ద్వారా వ్యక్తిగతంగా ఎదగడంతో పాటు మాచర్ల ప్రాంతానికి గుర్తింపు తీసుకురావచ్చని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలు, విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.స్థానిక క్రీడాకారుల మధ్య పోటీతత్వంతో పాటు స్నేహభావాన్ని పెంపొందించేలా ప్రీమియర్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలను నిర్వహించి యువ ప్రతిభను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.



# కొన్ని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న యుఎల్ సి దరఖాస్తులకు మోక్షం

**- అర్హత ఉన్న కేసులను పరిశీలించి క్రమబద్ధీకరించాలని ఆదేశాలు**

**- 22ఏ చిక్కుముడులను ఒక్కొక్కటిగా విప్పుతున్న ప్రజా ప్రభుత్వం**

**- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలకు కార్యరూపం**

**- ఇప్పటికే మూడు కీలక నిర్ణయాలు**




హైదరాబాద్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ ::: కొన్ని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యుఎల్ సి) దరఖాస్తుల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం 2016లోనే యుఎల్ సి కింద పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు జీవో జారీ చేసినప్పటికీ, దానిని అమలు చేయకపోవడంతో వేలాది దరఖాస్తులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండిపోయాయని తెలిపారు. ఫలితంగా ప్రజలు తమ భూములపై హక్కులు, లావాదేవీల విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా సహచర క్యాబినెట్ మంత్రులతో చర్చించి 22ఏ సమస్యలకు ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.

యుఎల్ సి పెండింగ్ దరఖాస్తులపై తాజా నిర్ణయం

తెలంగాణ పట్టణ భూ గరిష్ఠ పరిమితి చట్టం (యుఎల్ సి) కింద పాక్షికంగా క్రమబద్ధీకరించిన, క్రమబద్ధీకరించని కాలనీలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హత ఉన్న కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు గతంలో జారీ చేసిన జిఓ నెంబర్ .455, 456, 747, 92 కింద వచ్చిన పెండింగ్ యుఎల్ సి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించే విధంగా ఆదివారం నాడు మెమో నెంబర్. 48062/యుఎల్ సి /ఏ1/2026-1, జారీ చేసినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన కేసుల్లో నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని ప్రక్రియలు పూర్తి చేసి క్రమబద్ధీకరణ చర్యలు తక్షణం చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

- 2016లో జీవో అమలు మాత్రం శూన్యం

యుఎల్ సి సమస్యల పరిష్కారానికి గత ప్రభుత్వం 2016లో జీవో జారీ చేసినప్పటికీ, ఆ జీవోను అమలు చేయకపోవడంతో ఏళ్ల తరబడి దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయని అన్నారు.

- 22ఏ సమస్యలకు ఒక్కొక్కటిగా పరిష్కారం ఈ నెల 16న శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్షన్ 22ఏతో ముడిపడి ఉన్న 10--12 కీలక అంశాలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తామని ఇచ్చిన హామీకి అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.ఇప్పటికే 22ఏ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం, ఆ తర్వాత జి.ఓ 118కు అనుగుణంగా మెమో జారీ, ఆ వెంటనే జి .ఓ 76కు అనుగుణంగా మెమో ఇవ్వడం జరిగిందన్నారు. 22 ఎ లో ఉన్నప్పటికీ జిహెచ్ఎంసి, హెచ్ ఎండిఏ, డిటిసిపి, మున్సిపల్ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తూ ఉత్తరులు జారీ చేయడం జరిగిందన్నారు. తాజాగా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న యుఎల్ సి దరఖాస్తుల పరిష్కారానికి స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చామన్నారు. మిగిలిన అన్ని సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపిస్తామని తెలిపారు. - ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం "దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని, వారికి ఇబ్బందులు కలిగిస్తున్న ప్రతి భూ సమస్యను పరిశీలించి, చట్టం, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అన్నారు.

